RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 340 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

మంగళవారం 02, మే 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## రికార్డు సృష్టించిన జీఎస్టీ వసూళ్లు

**ఏప్రిల్‌లో రూ.1.87 లక్షల కోట్లు**



**న్యూఢిల్లీ,మే1,(ప్రజా మంటలు):** జీఎస్టీ వసూళ్లు రికార్డు సృష్టించాయి. ఏప్రిల్ 2023 నెల జీఎస్టీ స్థూల ఆదాయం రికార్డ్ స్థాయిలో రూ.1.87 లక్షల కోట్లుగా నమోదయ్యింది. ఇందులో సీజీఎస్టీ రూ.38,440 కోట్లుగా, ఎస్‌జీఎస్టీ రూ.47,412 కోట్లుగా, ఐజీఎస్టీ రూ.89,158 కోట్లుగా ఉంది. ఇక సెస్ రూ.12,025 కోట్లుగా ఉంది. కాగా జీఎస్టీ విధానం ప్రవేశపెట్టాక ఇదే జీవితకాల గరిష్ఠంగా ఉంది. కాగా గతేడాది 2022 ఏప్రిల్ నెలలో ఆదాయం రూ.1,67,540 కోట్లుగా ఉంది. ఏడాదిపరంగా చూస్తే 12 శాతం వృద్ధి నమోదయ్యింది. 20 ఏప్రిల్ 2023న అద్భుతమే జరిగింది. ఈ ఒక్క రోజే ఏకంగా రూ.68,228 కోట్ల ట్యాక్స్ వసూలైంది.



# పాలమూరు పనుల్లో వేగం పెంచండి

### కొత్త సచివాలయంలో సందడి

- మధ్యాహ్నం సచివాయానికి కెసిఆర్ రాక
- ఉత్సాహంగా ఉద్యోగుల రాక
- ఉదయాన్నే సచివాలయం చేరుకున్న మంత్రులు

**హైదరాబాద్,మే1,(ప్రజా మంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయానికి సోమవారం మధ్యాహ్నం చేరుకున్నారు. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పనులు, కరివేన, ఉదండాపూర్ కాల్వల విస్తరణ పనులతో పాటు ఉదండాపూర్ నుంచి తాగునీరు తరలింపు పనులపై కేసీఆర్ సమీక్షించనున్నారు. నారాయణ్‌పూర్, కొడంగల్, వికారా బాద్ వెళ్లే కాల్వల పనులపై కూడా కేసీఆర్ సమీక్ష చేయ నున్నారు. ఈ సమావేశానికి సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.

మిగతా... 2లో

- పాలమూరు-రంగారెడ్డి పరిధిలో మంచినీటి సరఫరా
- జులై వరకు కరివెన జలాశయంకు నీళ్లు తరలించాలి
- అధికారులతో సమీక్షలో సిఎం కెసిఆర్ ఆదేశాలు

**హైదరాబాద్,మే1,(ప్రజా మంటలు):** సుప్రీంకోర్టు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో తాగునీటి పనులను కొనసాగించేందుకు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల్లో తాగునీటి సరఫరాకు సంబంధించిన పనుల పురోగతిపై సీఎం కెసిఆర్ ఉన్నతస్థాయి సమీక్షలో కూలంకషంగా చర్చించారు. ఇందులో భాగంగా జులై వరకు కరివెన జలాశయంకు నీళ్లు తరలించాలని, ఆగస్ట్ వరకు ఉద్దండాపూర్ వరకు నీటిని ఎత్తిపోయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కొత్తగా నిర్మించిన సచివాలయంలో తొలిసారి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. నార్లపూర్, ఏదుల, వట్టెం, కరివెన, ఉద్దండాపూర్ జలాశయాల మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని.. పంప్‌హౌస్‌లు, విద్యుత్ సబ్ స్టేషన్లు, కన్వేయర్ సిస్టమ్‌లోని పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాలమూరు జిల్లాలో ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్ సాగర్ పనులకు సంబంధించిన పురోగతిపై సమీక్షించారు. మిగిలిన కొద్దిపాటి పనులను ఈ జూన్‌లోగా పూర్తి చేయాలని అధికారులను సీఎం సూచించారు.

సమీక్షా సమావేశంలో మంత్రులు నిరంజన్ రెడ్డి, వీ శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎంపీలు పోతుగంటి రాములు, మన్నె శ్రీనివాస్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, కాలె యాదయ్య, ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, ఎస్ రాజేందర్ రెడ్డి, గువ్వల బాలరాజు, హర్షవర్ధన్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, అంజయ్య యాదవ్, ప్రకాశ్ గౌడ్, మహేశ్ రెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జైపాల్ యాదవ్, మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ హాజరయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం కార్యదర్శి స్మితా సబర్వాల్, ఆర్థికశాఖ

మిగతా... 2లో



'మే డే' కానుకగా పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచినందున సీఎం శ్రీ కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపిన కార్మిక సంఘం నేతలు

# సఫాయన్నకు 'మే'డే కానుక

- పారిశుద్ధ్య కార్మికులకు కెసిఆర్ శుభవార్త
- మేడే కానుకగా వేయి రూపాయల వేతనం పెంపు
- రాష్ట్రవ్యాప్తంగా 1,06,474 మంది కార్మికులకు లబ్ధి

**హైదరాబాద్,మే1,(ప్రజా మంటలు):** పారిశుద్ధ్య కార్మికులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే రోజైన సోమవారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పారిశుద్ధ్య కార్మికుల వేతనం రూ.వెయ్యి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. తక్షణమే వేతనాల పెంపు అమలులోకి రానున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,06,474 మంది కార్మికులకు లబ్ధి చేకూరనున్నది. జీహెచ్‌ఎంసీ, జలమండలి, కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెరగనున్నాయి. పెరిగిన వేతనాలు తక్షణమే అమలులోకి వస్తాయని సీఎం తెలిపారు. సఫాయన్న నీకు సలాం అన్న' అనే నినాదంతో పారిశుద్ధ్య కార్మికుల కృషిని, త్యాగాలను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి గుర్తిస్తూ వారి సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని సీఎం అన్నారు.

మిగతా... 2లో

# ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సంచలనం

- మూడో ఛార్జ్‌షీటులో కవిత భర్త అనిల్ పేరు
- కవిత సన్నిహితుల పేర్లు కూడా ప్రస్తావన



**న్యూఢిల్లీ,మే1,(ప్రజా మంటలు):** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సంచలనం చోటు చేసుకుంది. ఇడి మూడో చార్జ్ షీట్ వేయగా, అందులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత భర్త అనిల్ పేరు చోటుచేసుకుంది. ఇడి ఇందులో సంచలన విషయాలు చెప్పింది. ఆర్థిక లావాదేవీలపై కీలక అభియోగాలు మోపింది ఈడీ. లిక్కర్ స్కాంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితనే ముడుపులు ఇచ్చారని ఆరోపించింది. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కవిత తమ బినామీల ద్వారా వ్యాపారం చేశారని తెలిపింది. లిక్కర్ లాభాలతో అరుణ్ పిళ్లై ద్వారా కవిత భూములు కొనుగోలు చేశారని చెప్పింది. తనకున్న పలుకుబడితో హైదరాబాద్ లో తక్కువ ధరకే కవిత భూములు కొన్నారని తెలిపింది. భూముల కొనుగోలు లావాదేవీలన్నీ అరుణ్ పిళ్లై బ్యాంక్ ఖాతా ద్వారానే జరిగినట్లు చెప్పింది.

చార్జ్ షీట్ లో కవిత భర్త అనిల్ కుమార్ తో పాటు ఆమె సన్నిహితుల పేర్లను చేర్చింది ఈడీ. చార్జి షీట్ లో ఫినిక్స్ శ్రీహరి పేరు, కవిత సన్నిహితులు వి. శ్రీనివాస రావు, సృజన్ రెడ్డి పేర్లను చేర్చింది. ఇండో స్పిరిట్ కు తన వాటాను అరుణ్ పిళ్లై ద్వారా కవితనే డబ్బులు ఇచ్చినట్లు పేర్కొంది. కవిత బినామీగా వ్యవహరించి ఆరోపణలు ఎదుర్కొన్న అరుణ్ రామచంద్ర పిళ్లైని ఈడీ మార్చి 6న అరెస్ట్ చేసింది. కేసులో మరో నిందితుడిగా ఉన్న సమీర్ మహేంద్రతో కలిసి ఢిల్లీ లిక్కర్ స్కాంలో..

మిగతా... 2లో



## గొల్లకుర్మల ఆర్థికాభివృద్ధి లక్ష్యం

- ఇందుకోసం రూ.405 కోట్ల నిధుల విడుదల
- రెండవ విడత గొర్రెల పంపిణీపై మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట,మే1,(ప్రజా మంటలు):** గొల్ల కుర్మ, యాదవులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే గొర్రెల పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టారని మంత్రి హరీష్ రావు చెప్పారు. అర్హులైన ప్రతీ గొల్ల కుర్మ యాదవులకు గొర్రెల యూనిట్ ను అందజేస్తున్నామన్నారు. సిద్దిపేట

మిగతా... 2లో

# ఇక కోరుకున్న వెంటనే విడాకులు

- విడాకుల చట్టంపై సుప్రీం కీలక తీర్పు
- ఆరు నెలలు వేచిచూసే అవసరం లేదు
- పరస్పర అంగీకరం ఉంటే వెంటను విడిపోవచ్చు
- ఐదుగురు సభ్యుల ధర్మాసనం వెల్లడి




**న్యూఢిల్లీ,మే1,(ప్రజా మంటలు):** దేశ అత్యున్నత న్యాయ స్థాన మైన సుప్రీం కోర్టు విడాకుల మంజూరుపై కీలక తీర్పు వెలువరించింది.'మే' దేన సుప్రీం కీలక తీర్పు వెల్లడి కావడం విశేషం. విడాకుల ప్రక్రియను ధర్మాసనం మరింత సులభతరం చేసింది. విడాకుల కోసం 6 నెలలు వేచి చూడాల్సిన అవసరం లేదని కోర్టు అభిప్రాయపడింది. దంపతులు కోరుకుంటే వెంటనే విడాకుల మంజూరు చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఏకాభిప్రాయం ముఖ్యమని విడాకు లపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. విడాకుల ప్రక్రియను సులభతరం చేస్తూ ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సంచలన తీర్పు వెలువరించింది. దంపతులు పరస్పర అంగీకారంతో విడిపోవాలని అనుకుంటే విడాకుల కోసం 6 నెలలు ఆగాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయ పడింది. కొన్ని షరతులతో ఆరునెలల నిరీక్షణ నిబంధనలను సడలించిన సుప్రీంకోర్టు.. దంప తులు కోరుకుంటే వెంటనే విడాకుల మంజూరు చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. దంపతుల వివాహ బంధం విచ్ఛిన్నమైతే... కోర్టు విడాకులు మంజూరు చేయొచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆర్టికల్ 142 ప్రకారం ప్రత్యేక అధికారాలను ఉపయోగించి సుప్రీంకోర్టు విడాకులను మంజూరు చేయొచ్చని తెలిపింది. భార్యాభర్తలు పరస్పర అంగీకారంతో విడిపోవాలని అనుకుంటే

మిగతా... 2లో

## ఉగ్రవాదుల అదుపులో 14 యాప్‌లు

- నిషేధం విధించిన కేంద్ర ప్రభుత్వం




**న్యూఢిల్లీ,మే1,(ప్రజా మంటలు):** దేశ భద్రతను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం 14 మొబైల్ మెసెంజర్ యాప్‌లను నిషేధించింది. యాప్‌లు తీవ్రవాద కార్యకలాపాలకు వినియోగిస్తున్నారని, ఉగ్రవాదులు ఈ మొబైల్ మెసెంజర్ యాప్‌లను వినియోగిస్తున్నట్లుగా పేర్కొంది. ఈ యాప్‌ల ద్వారా ఉగ్రవాదులకు పాక్ నుంచి సందేశాలు వచ్చేయని పేర్కొంది. నిషేధించిన యాప్‌లలో క్రిప్‌వైజర్, ఎనిగ్మా,

మిగతా... 2లో

## కొనసాగుతున్న ఆపరేషన్ కావేరీ

- జెడ్డా నుంచి మరో 186 మంది రాక



**న్యూఢిల్లీ,మే1,(ప్రజా మంటలు):** సూడాన్‌లో అంతర్యుద్ధం కారణంగా అక్కడి నివసిస్తున్న భార తీయులను స్వదేశానికి తీసుకువచ్చే 'ఆపరేషన్ కావేరి' వేగంగా కొనసాగుతోంది. తాజాగా జెడ్డా నుంచి 186 మందితో వాయిసేన విమానం కేరళలోని కొచ్చికి చేరుకుంది. విడతల వారీగా సూడాన్ నుంచి జెడ్డాం మీదుగా స్వదేశానికి భారతీయులను తరలిస్తున్నారు. 186 మంది ప్రయాణికులతో కూడిన

మిగతా... 2లో

## ఐసిస్ చీఫ్ అబు హుస్సేన్ అల్ ఖురేషీ హతం

- వివరాలు వెల్లడించిన టర్కీ అధ్యక్షుడు



**న్యూఢిల్లీ,మే1,(ప్రజా మంటలు):** ఐసిస్ చీఫ్ అబు హుస్సేన్ అల్ ఖురేషీ హతమయ్యాడు. అతన్ని మట్టుబెట్టినట్లు టర్కీ అధ్యక్షుడు టయిప్ ఎర్డోగన్ ప్రకటించారు. టర్కీ ఎంఐటీ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ చేపట్టిన ఆపరేషన్‌లో అబు హుస్సేన్ అల్ ఖురేషీ మృతి చెందినట్లు తెలిపారు.

ఈ ఆపరేషన్ ఏప్రిల్ 29వ తేదీ శనివారం జరిగినట్లు వెల్లడించారు. 60 నిమిషాల్లో జరిగిందని...మృతదేహాన్ని పరీక్షించిన తర్వాత అది ఐసిస్ చీఫ్‌దేనని నిర్ధారించినట్లు తెలిపారు. ఐసిస్ చీఫ్ అబు హసన్ అల్ హస్మినీ ఆల్ ఖురేషిని గతేడాది

మిగతా... 2లో

### ప్రజానాడి




# టెలిఫోన్ భవన్ వద్ద ఉద్రిక్తత

- సచివాలయం వెళ్లకుండా రేవంత్ అడ్డగింత
- అనుమతి లేదంటూ పోలీసుల వెల్లడి



**హైదరాబాద్,మే1,(ప్రజా మంటలు):** హైదరాబాద్ టెలిఫోన్ భవన్ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. సెక్రటేరియట్ వెళ్లేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నించగా పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. అనుమతి లేదంటూ కాంగ్రెస్ నేత రేవంత్ ను పోలీసులు అడ్డుకోవడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. ఓఆర్ఆర్ లీజు విషయంపై రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అపాయింట్ మెంట్ కోరారు. కానీ ఆయనకు అపాయింట్ మెంట్ లేకున్నా, సచివాలయానికి వెళ్లే ప్రయత్నం చేస్తున్నారని పోలీసులు రేవంత్ ను అడ్డుకున్నారు. కాంగ్రెస్ నేతలు రేవంత్‌ను అనుమతించాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఎంపీ అయి ఉండి తనను సెక్రటేరియట్ కు వెళ్లకుండా అడ్డుకోవడం ఏంటని రేవంత్ రెడ్డి పోలీసులపైర్ అవుతున్నారు. కానీ పోలీసులు రేవంత్ ను అడ్డుకోవడంతో గంటపాటు హైడ్రామా నడిచింది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లీజ్ పై నల్లగొండలో మూడు రోజుల కిందట రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఓఆర్ఆర్ లీజులో భారీ స్కామ్ జరిగిందని, ఈ కుంభకోణంలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు చేతులు

మిగతా... 2లో

# పేదల ఇళ్ల క్రమబద్ధీకరణకు గ్రీన్ సిగ్నల్

- జివో 58,59 మేరకు మరో నెలరోజుల గడువు
- సిఎం కెసిఆర్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్,మే1,(ప్రజా మంటలు):** జంట నగరాల పరిధిలోని మున్సిపాలిటీ పరిధిలోని పేదల ఇండ్ల నిర్మాణానికి ఇబ్బందులు లేకుండా.. నిబంధనల మేరకు ఇండ్ల స్థలాలను క్రమబద్ధీకరించి, న్యాయమైన హక్కులను కల్పించినట్లు సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు నోటరీ స్థలాలను జీవో 58-59 ప్రకారం క్రమబద్ధీకరిం చుకునేందుకు మరో నెల రోజులు గడువు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తక్షణమే తమ తమత నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలను కలిసి తమ కున్న నోటరీ తదితర ఇండ్ల స్థలాల రెగ్యులేషన్ సమ స్యలను తెలుపుకోవాలని సూచించారు. అన్ని సమ స్యలను క్రోడీకరించి, పరిష్కరించి, వారికి న్యాయ పరమైన హక్కులతో కూడిన పట్టాలను ప్రభుత్వం అందజేస్తుందని సీఎం తెలిపారు. ఏకకాలంలో ఒకే మొత్తంలో పేదల ఇండ్ల సమస్యలు పరిష్కారం కావాలనేది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఇందుకు సంబంధించిన ప్రత్యేక డ్రైవ్‌ను

మిగతా... 2లో

## సఫాయన్నకు 'మే'డే కానుక

**మొదటిపేజీ తరువాయి..**

రాష్ట్రంలో కష్టించి పనిచేసే ప్రతీ ఒక్క కార్మికుని సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికుల జీతాలు కూడా పెంచాలని నిర్ణయించామని, ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్థిక శాఖను ఆదేశించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణ పల్లెలు, పట్టణాలు గుణాత్మక అభివృద్ధిని సాధించడంలో పారిశుద్ధ్య కార్మికుల శ్రమ గొప్పదన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన ప్లలెలు, పట్టణాలకు అవార్డులు రావడం వెనుక వీరి కృషి దాగి ఉన్నదని సీఎం తెలిపారు. ప్లలెలు, పట్టణాల్లో నాటి, నేటి పరిస్థితులకు ఎంతో స్పష్టమైన తేడా ఉన్నదని సీఎం అన్నారు. కార్మికుల కష్టసుఖాలను తెలుసుకుంటూ, రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ వారి జీతాలను ఎప్పటికప్పుడు పెంచుకుంటూ వారికి అండగా నిలబడిందని అన్నారు. తద్వారా పారిశుద్ధ్య కార్మికులు కూడా అదే కృతజ్ఞత భావంతో మనస్ఫూర్తిగా పని చేస్తూ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావడం పట్ల ఈ సందర్భంగా సీఎం హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ నిర్ణయంపై పారిశుధ్య కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ఇక కోరుకున్న వెంటనే విడాకులు

**మొదటిపేజీ తరువాయి..**

అందుకోసం ఆరు నెలలు ఆగాల్సిన అవసరం లేదని..కొన్ని షరతులతో ఈ తప్పనిసరి నిరీక్షణ గడువును ఎత్తివేయొచ్చని జస్టిస్ కిషన్ కౌల్, సంజీవ్ ఖన్నా, అభయ్ ఎస్. ఓకా, విక్రమ్ నాథ్, జేకే మహేశ్వరిలతో కూడిన ధర్మాసంన తీర్పు వెలువరించింది. విడాకుల అంశాన్ని కుటుంబ న్యాయస్థానాలకు రిఫర్ చేయ కుండానే సుప్రీంకోర్టు నేరుగా విడాకులు మంజూరు చేయాలంటూ పలు పిటీషన్లు దాఖలయ్యాయి. పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకునే వారి విషయంలో సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 పరిధిలోని ప్రత్యేక అధికారాలను వినియోగించుకునే వీలుందా అనే దానిపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఐదేళ్ల క్రితం 2016 జూన్ 29న ఈ పిటిషన్లను ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేశారు. కొన్నాళ్ల పాటు విచారించిన బెంచ్..2022 సెప్టెంబర్ లో తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా సోమవారం తీర్పు వెలువరించింది. వివాహ బంధం మెరుగుపర్చు కోవడానికి అవకాశం లేని కేసుల్లో వెంటనే విడాకులు మంజూరు చేయాలని సుప్రీం ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఆర్టికల్ 142 ప్రకారం ప్రత్యేక అధికారాలను ఉపయోగించి సుప్రీం ఈ తీర్పు వెల్లడించడం గమనార్హం. ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పు వెల్లడించింది. హిందూ వివాహ చట్టం 1955 ప్రకారం.. వైవాహిక బంధంలో తలెత్తిన మనస్పర్థల వల్ల విడాకులకు దరఖాస్తు చేసుకున్న జంటలకు ఆరు నెలల గడువు ఇస్తారు. ఈ ఆరు నెలల్లో భార్యాభర్తలిద్దరూ మనసు మార్చుకుని విడాకులపై వెనక్కి తగ్గితే వారి వైవాహిక బంధం నిలబడుతుందనే సదుద్దేశంతో ఈ ఆరు నెలల సమయాన్ని జంటలకు ఇవ్వడం జరుగుతుంది. ఆరు నెలల తర్వాత కూడా సదరు జంట విడాకులు తీసుకునేందుకే మొగ్గుచూపితే న్యాయస్థానం ఆ జంటకు విడాకులు మంజూరు చేస్తుంది.భారతీయ సంస్కృతిలో వివాహం ఒక కట్టుబాటు. ఆడ, మగ అనే ఇద్దరిని ఏకం చేయడం దీని లక్ష్యం. దీని ద్వారా వ్యక్తులు, కుటుంబాలు మంచి మార్గంలో వెళితే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుంది. వివాహాన్ని తంతుగా కాకుండా ఒక వ్యవస్థగా తీర్చిదిద్దారు. వివాహ వ్యవస్థ పది కాలాలపాటు పదిలంగా ఉండటానికి వీలుగా దీనికంటూ కొన్ని ధర్మాలను నిర్దేశించారు. దురదృష్టవశాత్తు ఈ వ్యవస్థ గొప్పదనం, దాని అవసరం, దీని ధర్మం నేటి యువతకు తెలియడం లేదు. ఇప్పుడు వివాహం ఒక వ్యవస్థగా.. అంతే బలంగా ఉన్నదా ? అంటే కచ్చితంగా చెప్పలేం. పరిస్థితులు, వ్యక్తులు, వారి మనస్తత్వాలు, ఆర్థిక స్థితిగతులకు ఇచ్చే ప్రాధమ్యాలు మారిపోయాయి. సామాజిక బాధ్యత కంటే వ్యక్తి స్వేచ్ఛకు పెరిగిన ప్రాధాన్యత అనేక విడాకులకు కారణమవుతున్నాయి. ఒకరితో మరొకరు సర్దుకోలేక పోవడం, అలాంటి విషయాలపై అవగాహన కలిగించే పెద్దలు వారి దరిదాపుల్లో కనిపించకపోవడం, ఉపాధి వ్యవస్థల్లో వచ్చిన మార్పులు, రాజీ పడటం ఒక అసమర్థత అని నమ్మే స్థితి ఏర్పడడం భార్యాభర్తల మధ్య ఏర్పడుతున్న అగాధాలకు కారణాలుగా విశ్లేషిస్తున్నారు. ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించు కుంటూ భార్యాభర్తలు సర్దుబాటు ధోరణితో ముందుకు వెళ్లాలని కటుఉంబ పెద్దలు సూచిస్తున్నారు.

## గొల్లకుర్మల ఆర్థికాభివృద్ధి లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..**

జిల్లాలో 17వేల మందికి యూనిట్లను పంపిణి చేస్తామని, ఇందుకోసం రూ.405 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోందని చెప్పారు. సిద్ధిపేటలోని బైరి అంజయ్య గార్డెన్‌లో రెండవ విడత గొర్రెల పంపిణీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి హరీష్ రావు మాట్లాడారు. గొల్ల కుర్మల సంక్షేమం కోసం ఇన్ని పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం దేశంలో ఎక్కడా లేదన్నారు మంత్రి హరీష్ రావు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకంతో బాల్య వివాహాలు రద్దయ్యాయని చెప్పారు. గొల్ల కుర్మ యాదవులకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో కేసీఆర్ ముందున్నారని, ఇప్పటికే చాలా పదవులు ఇచ్చారని చెప్పారు. హైదరాబాద్‌లో గొప్పగా గొల్ల కుర్మ యాదవులకు ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నామని వివరించారు. సిద్ధిపేటలో ఇప్పటికే ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించామన్నారు. గొల్ల కుర్మ యాదవుల సంస్కృతి చాలా గొప్పదని, బీరప్ప ఉత్సవాలు గొప్పగా నిర్వహిస్తారని మంత్రి హరీష్ రావు చెప్పారు. కొమురవెల్లి మల్లన్న దేవాలయాన్ని గొప్పగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గొల్ల కుర్మ యాదవజాతి గౌరవాన్ని నిలబెడతామన్నారు. తమ కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న సీఎం కేసీఆర్ కు గొల్ల కురుమ యాదవులు అండగా ఉండాలని కోరారు. సిద్దిపేట -జిల్లాలో 17 వేల మంది గొల్ల కుర్మ లబ్ధిదారులతో త్వరలోనే సభ నిర్వహిస్తామని, వారందరికీ తానే భోజనాలు పెడుతానని మంత్రి హరీష్ రావు చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రంలో వినియోగించనంతగా ఇక్కడి ప్రజలు మాంసాన్ని వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుండి మాంసాన్ని దిగుమతి చేసుకోకుండా.. ఇక్కడి గొల్ల కుర్మలకే గొర్రెలు ఇచ్చి మాంసం ఉత్పత్తి చేయడం కోసం రూ.11 వేల కోట్ల నిధులతో గొర్రెల పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారని వివరించారు. ఇతర రాష్ట్రాల నాయకులు, ఇతర ప్రాంతాల ప్రతిపక్ష నాయకులు సైతం తెలంగాణ అభివృద్ధిని మెచ్చుకుంటున్నారని మంత్రి హరీష్ రావు చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు గజినీల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ నాయకులు గల్లీలో తిడుతున్నారని, ఢిల్లీలో అవార్డులు ఇస్తున్నారని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ పథకాలను అన్ని దేశాలు ప్రశంసిస్తున్నాయని మంత్రి హరీష్ రావు చెప్పారు. తెలంగాణ పథకాలను కేంద్ర ప్రభుత్వం కాపీ కొడు తోందన్నారు. గొల్ల కుర్మల నైపుణ్యాన్ని, గొప్పదనాన్ని సీఎం కేసీఆర్ అసెంబ్లీ వేదికగా కొనియాడారని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన పని వల్ల జీవాలకు నీటి కొరత లేకుండా పోయిందన్నారు. గొల్ల కుర్మలు పుట్టుకతోనే గొప్ప నైపుణ్యం కలిగిన వారని జనగాం బీఆర్ఎస్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. గొల్ల కుర్మ యాదవులను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేస్తే రాష్ట్రం ఆర్థికాభివృద్ధి సాధిస్తుందనే ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సంక్షేమ పథకాలు ఇవ్వొద్దని ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణపై కక్ష కట్టారని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ అనుమతితోనే కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఖర్గేను నియమించారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంపదను దగ్గర పెట్టుకొని.. రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన వాటాను కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. సంక్షేమ పథకాలు వద్దంటున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు గొల్ల కుర్మలు బుద్ధి చెప్పాలని కోరారు.

## వానాకాలంలో కోటి 40 లక్షల ఎకరాలలో సాగు

### 14 లక్షల ఎకరాలలో ఉద్యాన పంటలు
### సాగుకు అనుగుణంగా వ్యవసాయశాఖ సన్నద్ధం
### సచివాలయంలో సమీక్షించిన మంత్రి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్,మే1,(ప్రజా మంటలు):** వానాకాలంలో కోటి 40 లక్షల ఎకరాలలో సాగు అంచనా వేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మరో 14 లక్షల ఎకరాలలో ఉద్యాన పంటల సాగుకు అవకాశముందని వెల్లడించారు. యూరియా, నానో డీఏపీ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలన్నారు. వ్యవసాయ అవసరాలలో డ్రోన్ వినియోగంపై యువతకు అవగాహన పెంచేందుకు చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటల సాగుకై డీసీసీబీల ద్వారా ఎకరానికి రూ.40 వేలు వరకు పంటరుణాలు అందించాలని చెప్పారు.

బాన్సువాడ, బోధన్, హుజూర్ నగర్, మిర్యాలగూడల మాదిరిగా వరి సాగు సీజన్ ముందుకు జరపాలని అధికారులకు మంత్రి వివరించారు.మార్చి చివరి వరకు యాసంగి కోతలు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటే వడగళ్ల వానల నుంచి నష్టాన్ని నివారించవచ్చని



అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ సమాయత్తం కావాలని సూచించారు. సేంద్రీయ సాగు, భూసారాన్ని దృష్టిలో ఉంచుకుని పచ్చిరొట్ట విత్తనాల సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి రూ.76.66 కోట్లు నిధుల విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం నూతన సచివాలయంలో వ్యవసాయ శాఖపై తొలి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులకు అందుబాటులో ఉంటూ విలువైనా సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. నానో సూచించారు.తక్కువ కాలంలో అధిక దిగుబడులు ఇచ్చే నూతన వరి వంగడాలను రైతులకు అందేలా చూడాలన్నారు. నకిలీ విత్తన పంపిణీ దారులపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమీక్షలో రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు కొండబాల కోటేశ్వర్ రావు, మార గంగారెడ్డి, కొండూరు రవీందర్ రావు, సాయిచంద్, తిప్పన విజయసింహారెడ్డి, మచ్చా శ్రీనివాస్ రావు, రాజావరప్రసాద్ రావు, రామకృష్ణారెడ్డి, ఉద్యానశాఖ డైరెక్టర్ హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సంచలనం

**మొదటిపేజీ తరువాయి..**

రామచంద్ర పిలశై కీలకంగా వ్యవహరించారని.. హవాలా రూపంలో నగదు లావాదేవీలు చేశారని.. ఈ లావాదేవీలకు సంబంధించి మరిన్ని వివరాలు రాబట్టాల్సి ఉన్నందున కస్టడీ ఇవ్వాలని పిటీషన్ దాఖలు చేసింది. పాత్ర ధారులు, సూత్రధారులకు సంబంధించి కీలక ఆధారాలున్నాయని మూడో ఛార్జిషీట్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా ప్రస్తావించింది. మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, రాఘవపై ఈడీ సంచలన అభియోగాలు చేసింది. అంతేకాదు, ఈ కేసులో ఇప్పటికే పలుమార్లు విచారణను ఎదుర్కొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేరును ఛార్జిషీట్‌లో ఈడీ పలుమార్లు




ప్రస్తావించింది. నిందితుల లావాదేవీలకు సంబంధించిన వాట్సాప్ చాట్స్, ఈ-మెయిల్స్‌ను ఛార్జిషీట్‌లో ఈడీ జత చేసింది. మద్యం వ్యాపారంతో పాటు ఆర్థిక లావాదేవీలపై ఈడీ అభియోగాలు చేయడం గమనార్హం. లిక్కర్ స్కాంలో ముడుపులను కవితే ఇచ్చారని ఈడీ పేర్కొనడం సంచలనంగా మారింది. ట్విస్ట్ ఏంటంటే ఛార్జిషీట్‌లో కవిత భర్త ఆర్ అనిల్ కుమార్ పేరు కూడా ఉంది. తొలిసారిగా కవిత భర్త పేరు ప్రస్తావనకు రావడం కొసమెరుపు. ఈడీ ఛార్జిషీటులో మాగుంట శ్రీనివాస్ రెడ్డి, రాఘవ, కవిత, శరత్ చంద్రారెడ్డి, అరుణ్ రామచంద్రన్ పిళ్ళై, బుచ్చిబాబు, అభిషేక్ బోయిన్ పల్లితో పాటు పలువురు ఇతర తెలుగు వ్యక్తులు, సంస్థల ప్రస్తావన ఉండటం గమనార్హం. అంతేకాదు.. కవిత సన్నిహితుడు శ్రుజన్ రెడ్డి, కవిత సన్నిహితుడు వి శ్రీనివాసరావు,ముత్తా గౌతమ్, ఫీనిక్స్ శ్రీహరి, తక్కళ్ళపల్లి లుపిన్, బి వి నాగేశ్వర్ రావు, రవిశంకర్ చిట్టి, దండు రాజేష్, రవివర్మ రాజు, కెవిఎస్ పి రాజు, అనిల్ రాజు, సంస్థలు ఫీనిక్స్ గ్రూపు, ఎన్ గ్రోత్ క్యాపిటల్, క్రియేటివ్ డెవలపర్స్, ఆంధ్రప్రభ పబ్లికేషన్స్, ఇండియా హెడ్ పేర్లను ఈడీ మూడో ఛార్జిషీట్‌లో చేర్చింది.

## ఉగ్రవాదుల అదుపులో 14 యాప్‌లు

**మొదటిపేజీ తరువాయి..**

సేఫ్‌స్విస్, విక్ఆర్ఎంఈ, మీడియెర్, బ్రియర్, బీచాట్, నాండ్‌బాక్స్, కొనియన్, ఐఎంవో, ఎలిమెంట్, సెకండ్ లైన్, జంగి, త్రీమా యాప్‌లను నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోని తమ సహచరులకు సందేశాలు పంపేందుకు ఈ యాప్‌లను వినియోగిస్తున్నారని కేంద్రం గుర్తించింది. పలు పరిశోధనా సంస్థలు సైతం ఈ విషయాన్ని ధ్రువీకరించాయి. ఈ క్రమంలో కేంద్రం యాప్‌లపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఈ యాప్‌లను కాశ్మీర్‌లోని ఉగ్రవాదులు తమ మద్దతుదారులు, కిందిస్థాయి వారికి సందేశాలు పంపడంతో పాటు చాటింగ్ కోసం వినియోగిస్తున్నట్లుగా భద్రతా సంస్థలు గుర్తించాయి. అయితే, ఆయా యాప్ డెవలపర్లు భారత్ లేరని, దేశం నుంచి ఆపరేట్ చేయడం లేదని తెలుస్తుంది. అయితే, భారతీయ చట్టాల ప్రకారం.. సమాచారం కోసం యాప్ కంపెనీలను సంప్రదించడం సైతం సాధ్యం కాదని, ట్రాక్ చేయలేని విధంగా రూపొందించినట్లు, డెవలపర్లను గుర్తించడం కూడమే కష్టమేనని అధికార వర్గాలు తెలిపాయి.

ఈ క్రమంలో యాప్‌లపై బ్యాన్ విధించినట్లు వెల్లడించాయి. ఇదిలా ఉండగా.. ఇప్పటికే దేశ భద్రతను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే పలు యాప్‌లపై కేంద్రం ఉక్కుపాద మోపిన విషయం తెలిసిందే. చైనాకు చెందిన 250 వరకు యాప్‌లపై నిషేధం విధించిన విషయం తెలిసిందే.

## కొనసాగుతున్న ఆపరేషన్ కావేరీ

**మొదటిపేజీ తరువాయి..**

విమానం కొచ్చికి చేరుకుంది' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఓఇం) అధికార ప్రతినిధి సోమవారం ట్వీట్ చేశారు. ఇప్పటివరకు సూడాన్ నుంచి 2,700 మంది సురక్షితంగా భారత్ చేరుకున్నారు. కాగా 'ఆపరేషన్ కావేరిలో భాగంగా 229 మందితో కూడిన విమానం ఆదివారం బెంగళూరుకు చేరుకుంది. దాం తోపాటు 40 మందితో కూడిన భారత వాయుసేన విమానం సీ-130జే దిల్లీకి చేరుకుంది. అంతేకాకుండా ఆపరేషన్ కావేరీలో భాగంగా మరో 135మంది భారతీయులు పోర్టు సూడాన్ నుంచి జెడ్డాకు బయలుదేరినట్లు అధికారులు వెల్లడించారు. గత కొన్ని రోజులుగా దాదాపు 1400 మంది భారతీయులను ఎంఈ విమానంలో తరలించినట్లు భారత వైమానిక దళం (ఎంఈ) సోమవారం ఇలా ట్వీట్ చేసింది. రెండు అ-130ఏ విమానాలు 90 ఏళ్లు పైబడిన వృద్ధులతో సహా 260 మంది సిబ్బందిని తరలించాయి.

## ఐసిస్ చీఫ్ అబు హుస్సేన్ అల్ ఖురేషీ హతం

**మొదటిపేజీ తరువాయి..**

నవంబర్ 30వ తేదీన ఆత్మాహుతి దాడిలో చనిపోయాడు. ఆ తర్వాత హస్మీనీ అల్ ఖురేషి స్థానంలో అబుల్ హుస్సేన్ అల్ ఖురేషీ ఐసీస్ చీఫ్‌గా నియమితుడయ్యాడు.

అతణ్ని మట్టుబెట్టేందుకు టర్కీ ఇంటె లిజెన్స్ బలగాలు రంగంలోకి దిగాయి. అతడు సిరియా ఉత్తర ప్రాంతంలో జిన్దారిలో తలదాచు కుంటున్నట్లు పసిగట్టాయి. ఈ సమయంలో అల్ ఖురేషీ ఉంటున్న జిన్దారి జోన్‌ను టర్కిష్ ఇంటెలిజెన్స్ ఏజెంట్స్, లోకల్ మిలటరీ అధికారులు దిగ్బంధించారు. ఆ తర్వాత ఖురేషీని అంతమొందించి.. ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, ఇరాన్ సహా పలు దేశాల్లో ఐసిస్ దాడులకు పాల్పడుతూ వస్తోంది. పదుల సంఖ్యలో జనాలు ఐసిస్ దాడిలో చనిపోయారు. భారత్‌లోనూ ఈ ఇస్లామిక్ స్టేట్ జాడలు చాలా ఉన్నాయి. కేరళ, తమిళనాడుకు చెందిన చాలామంది ఐసిస్‌లో చేరినట్లు గతంలో వార్తలొచ్చాయి. ఐసిస్ సానుభూతి పరులుగా ముద్రపడిన కొందరిని హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.

## పేదల ఇళ్ల క్రమబద్దీకరణకు గ్రీన్ సిగ్నల్

**మొదటిపేజీ తరువాయి..**

నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే సందర్భంలో వ్యవసాయ భూముల నోటరీ సమస్యలను కూడా పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారు. త్వరలోనే ఇందుకు సంబంధించి కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల పరిధిలోని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కలిసి జీవో 58-59 గడువును పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఎం సానుకూలంగా స్పందించారు. మరో నెల రోజుల గడువు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. సీఎంను కలిసిన వారిలో మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, నవీన్ కుమార్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, మాగంటి గోపినాథ్, దానం నాగేందర్, మాధవరం కృష్ణారావు, జాజుల సురేందర్, ఆత్రం సక్కు, ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ఉన్నారు.

## టెలిఫోన్ భవన్ వద్ద ఉద్రిక్తత

**మొదటిపేజీ తరువాయి..**

మారాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ ఓఆర్ఆర్ లీజ్ స్కాములో తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సీఎస్ సోమేష్ కుమార్, ఐఏఎస్ అరవింద్ కుమార్ కీలక పాత్రధారులు అన్నారు. వారిద్దరిని వదిలే ప్రసక్తే లేదని కాంగ్రెస్ నేత వ్యాఖ్యానించారు. ఓఆర్ఆర్ లీజ్ స్కామ్ లో విచారణ సంస్థకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విదేశీ పెట్టుబడులకు కీలకంగా మారిన ఓఆర్ఆర్ కు ప్రతి సంవత్సరం రూ. 700 నుండి రూ.800 కోట్ల వరకు టోల్ రూపంలోనే వస్తాయని రేవంత్ రెడ్డి చెప్పారు. అలాంటిది 30 ఏళ్ల కాలానికి ఓఆర్ఆర్ ను కేవలం రూ. 7,380 కోట్లకే లీజుకు ఇచ్చారని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇంత పెద్ద కుంభకోణాన్ని చూస్తూ కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని, నిందితులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ లీజు కుంభకోణంపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డును హెచ్ఎండీఏ 30 ఏళ్ల కాలానికి రూ.7,380 కోట్లకు ముంబయికి చెందిన ఐఆర్బీ ఇన్ ఫ్రా సంస్థకు టోల్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో లీజ్‌కు ఇవ్వడం తెలిసిందే. ఈ టెండర్ దక్కించుకునేందుకు నాలుగు కంపెనీలు టెండర్ల కోసం బిడ్లు దాఖలు



చేయగా.. దరఖాస్తుల పరిశీలన తర్వాత ఐఆర్బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ ఎల్1గా నిలిచింది. మొత్తం రూ.7,380 కోట్లకు బిడ్ ఖరారు అయింది. ఈ మొత్తం ఒకేసారి ప్రభుత్వానికి అందించాల్సి ఉంటుంది. లీజు కుదరడంతో ఇక నుండి నిర్వహణ నుండి టోల్ వసూలు వరకు ప్రైవేట్ సంస్థ పరిధిలోకి వెళ్లనున్నాయి. గత సంవత్సర కాలంగా దీనిపై హెచ్ఎండీఏ కసరత్తు చేస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో టెండర్లు పిలిచింది. మార్చి నెలాఖరుకు టెండర్ గడువు ముగిసిన తర్వాత మొత్తం 4 కంపెనీలు తమ బిడ్లను దాఖలు చేశాయి. బిడ్లు దాఖలు చేసిన కంపెనీలకు సంబంధించిన వివరాలు పరిశీలించి అధికంగా కోట్ చేసిన సంస్థకు ఓఆర్ఆర్ ను టోల్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ విధానంలో లీజుగు అప్పగించారు. ఇందులో భాగంగా ముంబయికి చెందిన ఐఆర్బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ కి బిడ్ దక్కింది. ఓఆర్ఆర్‌ను మొత్తం 158 కిలోమీటర్ల మేర నిర్మించారు. పలు జాతీయ, రాష్ట్ర రహదారులు దీనికి అనుసంధానమై ఉన్నాయి. ఓఆర్ఆర్‌పై ఎక్కి, దిగడానికి 44 పాయింట్లు ఉన్నాయి. అలాగే 22 ఇంటర్ ఛేంజ్ జంక్షన్లు ఉన్నాయి. టోల్ వసూళ్ల కింద్ ఏటా రూ.400 నుండి రూ.450 కోట్ల వరకు ఆదాయం సమకూరి ఏటా 5 శాతం వరకు పెంచుకునే వెసులుబాటు ఉంది.

## పాలమూరు పనుల్లో వేగం పెంచండి

**మొదటిపేజీ తరువాయి..**

స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు, ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్ కుమార్, సీఎం ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్ పాండే, ఈఎన్సీ మురళీధర్ రావు, లిఫ్ట్ ఇరిగేషన్ అడ్వైజర్ పెంటారెడ్డి, మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, సీఈలు హమీద్ ఖాన్, ధర్మా, ఎస్ఈలు రంగారెడ్డి, శ్రీనివాస్, విజయ భాస్కర్‌రెడ్డి, చక్రధర్, ఏఎస్ఎన్ రెడ్డి, ట్రాన్స్ కో డైరెక్టర్ సూర్య ప్రకాశ్, డీఈ పీఆర్ఎల్ఐఎస్ సయ్యద్ మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సచివాలయంలో సందడి

**మొదటిపేజీ తరువాయి..**

నూతన సచివాలయంలో కేసీఆర్ తొలి సమీక్ష ఇదే కానుంది. ఇదిలావుంటే తెలంగాణ కొత్త సచివాలయంఉద్యోగులతో కళకళ లాడుతోంది. ఉద్యోగులంతా డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయం





బాట పట్టారు. తొలిరోజు కావడంతో సచివాలయ ద్వారం వద్ద సందడి వాతావరణం నెలకొంది. సోమవారం నుంచి కొత్త సచివాలయంలోనే ఉద్యోగులు విధులు నిర్వహిచేందుకు క్యూ కట్టారు. ఉద్యోగి ఐడీ కార్డ్ చూసి లోపలికి భద్రత సిబ్బంది అనుమతి ఇచ్చారు. అయితే తొలిరోజు కావడంతో ఉద్యోగులు కాస్త ఉత్సాహంగా ఉన్నారు. మరోవైపు.. ఏ గేట్ నుంచి లోపలికి వెళ్ళాలో అర్థంకాక సచివాలయం చుట్టూ ఉద్యోగులు, పైలెట్ వాహనాలు తిరుగుతున్నాయి. మరికొందరు ఉద్యోగులు అరగంట నుంచి సచివాలయం చుట్టూ తిరిగారు. సూచికలు లేకపోవడంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డిలు సోమవారం ఉదయాన్నే సచివాలయానికి చేరుకున్నారు. మరికొందరు మంత్రులు ఇప్పుడిప్పుడే సచివాలయానికి చేరు కుంటున్నారు. కాగా.. కొత్త సచివాలయంలో నేడు కేసీఆర్ తొలి సమీక్షసమావేశం నిర్వహించ నున్నారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై సీఎం సమీక్ష నిర్వంచబోతున్నారు. కరివెన, ఉద్దండాపూర్ రిజర్వాయర్ల నుంచి నారాయణ్ పూర్ కొడంగల్ వికారాబాద్‌కు వెళ్లే తాగునీటి కాలువలను కేసీఆర్ సమీక్షిస్తారు.

ఈ సమావేశానికి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎం కార్యదర్శి స్మిత సబర్వాల్, ఇరిగేషన్ శాఖ కార్యదర్శి రజత్ కుమార్, ఆర్థిక కార్యదర్శి, ఇరిగేషన్ ఈఎన్సీ, ఛీఫ్ ఇంజనీర్లతో పాటు పలువురు అధికారులు హాజరుకానున్నారు. కొత్త పరిపాలనా సౌధంలో తొలిసారి నిర్వహిస్తున్న సమీక్షపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తెలంగాణతో పాటు హైదరాబాద్‌లో గత రెండు మూడ్రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. ఈ వర్షాల కారణంగా వాటిల్లిన పంట నష్టంపై కూడా అధికారులతో సీఎం మాట్లాడ నున్నారు. ప్రభుత్వం తరఫున తీసుకోవాల్సిన చర్యలను అధికారులు, మంత్రులకు కేసీఆర్ వివరించనున్నారు. ఏయే ప్రాంతాల్లో ఎంత పంట నష్టం వాటిల్లింది..? రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణం ఏం చేయాలి..? అనే విషయాలపై సమీక్షలో కేసీఆర్ చర్చించి అధికారులు కీలక సలహాలు, సూచనలు చేయనున్నారు. ముఖ్యంగా యాసంగి ధాన్యం, మక్కల కొనుగోలుకు సంబంధించిన వివరాలను అడిగి కేసీఆర్ తెలుసుకోనున్నారు. కాగా.. ఆదివారం నాడు సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆరు కీలక సీఎం సంతకం చేసిన సంగతి తెలిసిందే.

# స్కూటీ అదుపు తప్పి పడిపోయి కానిస్టేబుల్ 'వేదశ్రీ' మృతి

**జగిత్యాల/ మల్యాల మే 01 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మల్యాల పోలీస్ టౌన్ లో పనిచేసే 2018 బ్యాచ్ కి చెందిన మహిళా కానిస్టేబుల్ 'వేదశ్రీ' విధులు ముగించుకొని తన స్కూటీ పై ఇంటికి వస్తూ మల్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద







వాహనం అదుపుతప్పి పడిపోయింది. తీవ్ర గాయాలైన ఆమెను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందింది. విషయం తెలియగానే జిల్లా ఎస్పీ భాస్కర్ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. వేద శ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. వేద శ్రీ కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎస్బి ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు, మల్యాల సి.ఐ. రమణమూర్తి, ఎస్సై చిరంజీవి మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది నివాళులు అర్పించారు.

# మిట్టపెల్లి విమల, సుదర్శన్‌ల వివాహ వార్షికోత్సవం

**మల్యాల మే 01 (ప్రజామంటలు):** మల్యాల మండలం ఎంపీపీ %డ% సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు మిట్టపెల్లి విమల, సుదర్శన్ ల పెళ్లిరోజు వేడుకలు వారి





నివాసంలో యువకులు ఘనంగా నిర్వహించారు. ఉపసర్పంచ్ శ్రీనివాస్ ఏఎంసి వైస్ చైర్మన్ ఆసం శివకుమార్, గౌడ సంఘ%శీ% అధ్యక్షులు యాగండ్ల సుమన్, గౌడ్ రాకేష్ సురేష్, గౌడ్ సంఘ%శీ% యూత్ సభ్యులు, మానాల మాజీ సర్పంచ్ గంగారెడ్డి, వార్డ్ సభ్యులు నరేష్, శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జిపిఎస్‌ల సమ్మెకు మండల సర్పంచ్ల మద్దతు

**గొల్లపల్లి మే 01 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలో జిపిఎస్ ల సమ్మెకు మద్దతుగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఏరవేణి రమేష్ రంగధాముల పల్లి




సర్పంచ్ హనుమంత రెడ్డి, చిలువకోడూర్ సర్పంచ్ పద్మావతి రవీందర్, గొల్లపల్లి సర్పంచ్ నిశాంత్ రెడ్డి, భీమ్ రాజు పల్లి సర్పంచ్ సత్యనారాయణ, ఇస్రాజు పల్లి సర్పంచ్ గంగాధర్, అబ్బాపూర్ సర్పంచ్ పద్మా వెంకటేష్ లు సమ్మె శిబిరంలో కూర్చుని మద్దతు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శుల వల్ల గ్రామాలు అభివృద్ధి పథంలో కొనసాగుతున్నాయని తెలిపారు. మండల సర్పంచ్ల ఫోరం పక్షాన చేయాలని రూరల్ జిల్లా కలెక్టర్ కు జిల్లా పంచాయతీ అధికారికి ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఇస్తామని తెలిపారు.

## లయన్స్ సేవలు పెంచుటకు
# నూతన సభ్యుల ఆహ్వానం అనివార్యం

● దీపక్ భట్టాచార్య

**జనగామ మే 01 (ప్రజామంటలు):** విశ్వ వ్యాప్తంగా 210 దేశాలలో విస్తరించి సేవలందిస్తున్న లయన్స్ సేవా సంస్థలో పెరుగుతున్న సేవల సంఖ్యకు అనుగుణంగా నూతన సభ్యులకు ఆహ్వానం పలికి సేవా తత్పరత గల వారిని చేర్చుకోవడం అనివార్యంగా భావించి ముందుకు సాగాలని మల్టిపుల్ జి.ఎం. టి. కోఆర్డినేటర్, హైకోర్టు, సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది లయన్ దీపక్ భట్టాచార్య సూచించారు. 320 మల్టిపుల్ కౌన్సిల్ నిర్దేశంతో 320ఎఫ్ జిల్లా పరిధి జనగామలో ఆదివారం రాత్రి కెమిస్ట్స్ భవన్ లో నిర్వహించిన సదస్సు లో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అధ్యక్షత వహించిన ఈ సదస్సులో దీపక్ భట్టాచార్య మాట్లాడుతూ సేవలతో పాటు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ పురోభి వృద్ధికి, ఉత్తమ పౌరులుగా రాణించుటకు దోహదపడే లయన్స్ సంస్థలో సభ్యులుగా చేరడం ప్రతిష్ఠ గా భావించాలన్నారు. అవిభక్త వరంగల్ జిల్లాలో ఇంకా మిగిలి ఉన్న మారు మూల ప్రాంతాల్లోనూ లయన్స్ క్లబ్ లు విస్తరించుటకు ఈ ప్రాంతం నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా 320ఎఫ్ జిల్లాలో జరిగిన ప్రగతిని అభినందిస్తూ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు పని తీరును ప్రశంసించారు. ముఖ్య అతిథిగా హాజరైన మల్టిపుల్ కౌన్సిల్ సంయుక్త కార్యదర్శి ముచ్చా రాజిరెడ్డి మాట్లాడుతూ మల్టిపుల్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి నిర్దేశించిన లక్ష్యాల సాధనకు రీజియన్ చైర్మన్, జోన్ ఛైర్మన్ లు చేస్తున్న కృషిని ప్రశంసించారు. గత నెలలో మెంబర్షిప్ గ్రోత్ విషయములో మైల్ స్టోన్ అవార్డ్ లు సాధించిన క్లబ్ ల నాయకులను అభినందించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా గవర్నర్ ఎలెక్ట్ లయన్ ఎన్. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ తమ పదవీకాలం ప్రారంభం కానున్న జూలై నెలనుండి ప్రతి క్లబ్ ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని అక్కడే అన్ని రకాల అవసరమైన సేవా కార్యక్రమాలు నిర్వహించే దిశలో ముందుకు సాగనున్నట్లు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో సెకెండ్ వైస్ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ లయన్ డా. చంద్రశేఖర్ ఆర్యా, జిల్లా చీఫ్ అడ్వైజర్ పూర్వ జిల్లా గవర్నర్ డా. డి. లవకుమార్



రెడ్డి, జిల్లా అడ్మినిస్ట్రేటర్ చంద్రగిరి ప్రసాద్, క్యాబినెట్ కోశాధికారి అల్లాడి ప్రభాకర్ రావు, అదనపు కోశాధికారి పబ్బా చంద్రశేఖర్, జిల్లా గవర్నర్ లైజన్ ఆఫీసర్ క్రిష్ణ జీవన్ బజాజ్, రీజియన్ చైర్మన్లు దోర్నాల వెంకటేశ్వర్లు, గంగిశెట్టి ప్రమోద్ కుమార్, రేగురి వెంకన్న, కే. రాంగోపాల్ రెడ్డి, ఉషామూర్త, వనం గోపాల్ రావు, గ్లోబల్ యాక్షన్ టీమ్ నాయకులు డా. అజిత్ కుమార్, మహేష్ కుమార్, పెద్ది వెంకట నారాయణ గౌడ్, కదిరే రాజశేఖర్ రెడ్డి, సేవా స్వారూప్య భావజాలం గల పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఏకెవిఆర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

**భీమదేవరపల్లి మే 01 (ప్రజామంటలు):** ములుకనూర్ లోని ఏకేవీఆర్ జూనియర్, డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రిన్సిపల్ సిహెచ్. ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బలగం ఫేం కొమురయ్య పాత్రధారి కేతిరి సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో మొదటగా ఇన్చార్జి ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ కాలేజీ వార్షిక నివేదికను చదివి సభకు సమర్పించారు. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ%ా%. జీవితములో అతి కీలకమైన దశ విద్యార్థి దశ అని, ఏ నిర్ణయమైనా విద్యార్థి దశ నుండి ప్రారంభం అవుతుందని అన్నారు. చిన్ననాటి నుండి విద్యతోపాటు సామాజిక అంశాల పట్ల మక్కువ చూపించాలని అన్నారు. ప్రతి విద్యార్థి బాధ్యతగా చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. అనంతరం ఎస్సై మహేందర్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు పడ్డ కష్టాలను పిల్లలు పడవద్దనే ఉద్దేశంతో ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకానికి వమ్ము చేయకుండా చాలా కష్టపడి మరింత పెద్ద చదువులు చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అధిక సమయం సెల్ ఫోన్, అనవసర విషయాల మీద దృష్టి తగ్గించి, చదువు మీద దృష్టి పెట్టాలని అన్నారు. అలాగే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. వి బిలీవ్ సీఈవో జ్ఞానేంధర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నెరవేర్చుకుని డిగ్రీ పూర్తి చేసినట్లయితే తమ సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక, నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వచ్చిన అతిథుల చేతుల మీదుగా మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మోడల్స్ అందజేశారు.




ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అలిగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, శాతవాహన యూనివర్సిటీ రిటైర్డ్ రిజిస్ట్రార్ కోమల్ రెడ్డి, వాగ్దేవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఏనుగు మహేందర్ రెడ్డి, బ్యాంకు జనరల్ మేనేజర్ మార్పాటి రామ్ రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం శ్రీధర్ల కుమారస్వామి, ఏస్.రాజు, రంజిత్, శ్రీనివాస్, పి. రాజు, కాసర్ల రమేష్, నవీన్, నరేష్, రమేష్, పోలు శ్రీనివాస్, శనిగరం ఐలయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేకి, బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని
# కార్మికులచే మేడే ప్రతిజ్ఞ

**జనగామ మే 01 (ప్రజామంటలు):** కార్మిక వ్యతిరేకి బిజెపి మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి కార్మికులచే మేడే ప్రతిజ్ఞ చేయించారు. జనగామలో మేడే 137వ దినాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలోని హమాలి కార్మిక సంఘాలు, భవన నిర్మాణ కార్మికులు, 15 సెంటర్లలో జెండాలు ఎగరవేసి సిపిఐ ఆఫీసు నుండి భారీ ర్యాలీగా బయలుదేరి ఆర్టీసీ చౌరస్తా వద్దగల అంబేద్కర్ విగ్రహం ముందు ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో ఏఐటీసీ జిల్లా గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ 8 గంటల పని దినాలు కోసం ఎన్నో త్యాగాలు చేసి పోరాటాలు చేసి కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటలు పని చేయించాలని మోడీ బిజెపి ప్రభుత్వం కార్మికుల చేత వెట్టి చాకిరీ చేయిస్తుందని, వారు పోరాడి సాధించుకున్న చట్టాలను సైతం మార్చేసి నాలు కోడ్లకు విభజించేసి కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చె సాంప్రదాయాన్ని ప్రతి కార్మికుడు ప్రతిఘటించి బిజెపిని ప్రజల నుంచి దూరం చేయాలని రాజారెడ్డి పిలుపునిచ్చారు. 137 సంవత్సరాల క్రితం ఎన్నో త్యాగాలు చేసి ప్రాణాలర్పించి సాధించుకున్న ఎనిమిది గంటల పనిని తిరిగి హక్కుగా నిలబెట్టుకోవాలని, కార్పొరేట్ శక్తుల యజమానుల కొమ్ముగాస్తు వారి దాసులుగా మారినటువంటి బిజెపి పార్టీని ఎట్టి పరిస్థితుల్లో గెలవకుండా అందరు ప్రతిన భూనాలని అంబేద్కర్ సాక్షిగా కార్మికుల అందరి చేత బిజెపిని ఓడించి తీరుతామని ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర ప్రభుత్వంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా మేడే రోజును సెలవు దినముగా ప్రకటించకపోవడం సిగ్గుచేటు శోచనీయమని రాజారెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని తప్పు పట్టారు. రాబోయే రోజుల్లో కార్మిక వర్గం అన్ని రంగాలలో పనిచేసేవారు ఏకమై తీవ్రంగా



ప్రతిఘటించకపోతే బిజెపి తిరిగి కార్మిక వర్గాన్ని బానిసలుగా మారుస్తుందని, అందుకొరకు కార్మికులు ఏకమై ప్రతిఘటించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఆకుల శ్రీనివాస్ కామెడీ మల్లయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య మోటి శ్రీశైలం చామకూర యాకూబ్ గూడెల్లి రాజు, దయ నగేష్ బూమల్ల ఐలయ్య, యాదగిరి, తోట సుశీల, యాకయ్య, గోరంకొండ నాగరాజు, బిచ్చ, సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సాహితీ మధురిమలు
(కవిత)



స్నేహమానందాన్ని
పెంచుతు ఉంటుంది
వైరమారాటాన్నిజి
పంచుతు ఉంటుంది
మాట్లాడుట వెండైతే
వినువారికి బంగారం
సలహాలు మంచివైతే
వినిపించుకొనుటవసరం
జ్ఞాపకాలతో బతికిన
వృద్ధుడుగ మిగిలిపోవును
భావిపథకం రచించిన
యువకుడిగా తయారవును
మనం కాలాన్ని తప్ప
దేన్నయిన కొనవచ్చును
మనం జ్ఞానాన్ని తప్ప
ఏదైన అమ్మొచ్చును
త్వరగా లేచిన పక్షికి
మేతకేమి కొదువుండదు
త్వరగా లేచిన మనిషికి
జ్ఞానానికి కొదవలేదు

రచన:
రేణుకుంట్ల మురళి
కవి, గాయకులు, రచయిత
ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ పోయట్,
రైటర్ %ఱ% ఆథర్
చరవాణి: 8106 384 104

# మేడే ను ఘనంగా నిర్వహించిన 1104 యూనియన్

**కోరుట్ల టౌన్ మే 01 ( ప్రజామంటలు):** మెట్ పల్లి డివిజన్ పరిధిలోని మెట్పల్లి సబ్ డివిజన్ కార్యాల ప్రాంగణం యందు 1104 యూనియన్ ఆధ్వర్యంలో మే డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది. మే డే



కార్మిక దినోత్సవం పురస్కరించుకొని డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్, లక్కంపెల్లి సురేష్ లు మాట్లాడుతూ.... కార్మికులు ఐక్యంగా ఉన్నప్పుడే అన్నీ సాధించుకోవచ్చని, కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని కార్మికులు ఐక్యంగా ఉన్నప్పుడు శ్రమ దోపిడిని అరికట్టవచ్చని పేర్కొన్నారు కార్మికులు హర్షాన్ని వ్యక్తం చేయడం జరిగింది. మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్ జన్మదిన సందర్భంగా కార్మికుల హృదయ నేతగా మహేష్ అభివర్ణించగా కార్మికులందరూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్ మరియు సబ్ డివిజన్ నాయకులతోపాటు కార్మికులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## సూరారంలో మెగా
# ఉచిత వైద్య ఆరోగ్య శిభిరం
### 680 మందికి వైద్య పరీక్షలు, మందులు

**సికింద్రాబాద్ మే 01 (ప్రజామంటలు):** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (సీ.ఎస్.ఆర్) కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సహాకారంతో సోమవారం సూరారం లోని శ్రీరామ్నగర్ దీక్ష హైస్కూల్ ఆవరణలో జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య ఆరోగ్య శిభిరాన్ని



నిర్వహించారు. నారాయణ మల్లారెడ్డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసన్, వైద్య నిపుణులు ఈసందర్భంగా వైద్య పరీక్షలను నిర్వహించారు. 680 మందికి ఉచితంగా ఆర్.బీ.ఎస్. హెచ్.జీ, బీపీ, సైకోథెరపీ, ఈసీజీ పరీక్షలు నిర్వహించి, మందులను అందచేశారు. ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించడంతో పాటు మందులను కూడ ఇచ్చిన జనహిత సేవాట్రస్ట్, కోహెన్స్ లైఫ్ సైన్సెస్ వారికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ అనిత

**భీమదేవరపల్లి మే 01 (ప్రజామంటలు):** మండలంలోని బొల్లోనిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ జక్కుల





అనిత రమేష్ యాదవ్, సర్పంచ్ రాజుతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, గ్రామస్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజు మాట్లాడుతూ, కంటిచూపు సమస్యతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు, సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని, ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేస్తారని అన్నారు. 18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కనకయ్య, వార్డు మెంబర్స్ సదానందం, నిర్మల, విఎస్ వెంకటేశ్వర్లు, ఎంఓ వివేక్ వర్ధన్, ఆరోగ్య వైద్య సిబ్బంది కేఎల్ఎన్ స్వామి, స్వరూప, రాణి, బాబు, రాజమణి, సునీత, వసంత, కవిత, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల దినోత్సవము సందర్భముగా జెండా ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్.

**జగిత్యాల మే 01 (ప్రజామంటలు):** సోమవారం మేడే సందర్భముగా పట్టణములో మున్సిపల్ ఆఫీస్ యందు మున్సిపల్ కార్మికుల, హౌసింగ్ బోర్డు కాలనీ హమాలీ సంఘం మరియు గోవింద్ పల్లీ భవన నిర్మాణ కార్మిక సంఘముల కార్మికుల దినోత్సవము పురస్కరించుకుని జెండా ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్. ఈ సందర్భముగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.... కార్మికులు లేని సమాజము ను ఊహించలేమని, ముఖ్యముగా పారిశుధ్య కార్మికుల వలనే పట్టణము పరిశుభ్రం ఉంటుందని, అలాంటి కార్మికులను గౌరవించడం మనందరి బాధ్యత అని తెలిపారు. కార్మికులకు ప్రభుత్వము ఎపుడు అండగా ఉంటుందని, కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి. నరేష్, కౌన్సిలర్లు బొద్ల జగదీష్, కూతురు రాజేష్, పంబాల రామ్ కుమార్, కొలగాని సత్యం నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





# సమస్యలపై మరింత చిత్తశుద్ధితో సాగాలి!

స్వరాష్ట్రం సాధనతో పాటు ..తెలంగాణ పునర్నిర్మాణలం లోనూ ఎన్నో అద్భుత ఘట్టాలు ఆవిష్కృతం అవుతున్నాయి. అయితే అందులో కొన్ని డాంబికాలు లేదా అసత్యాలు ఉన్నా..తెలంగాణ గతంకన్నా భిన్నంగా ముందుకు సాగుతోందని చెప్పవచ్చు. ఇదే సందర్భంలో ప్రజలు ఆందోళన చెందుతున్న వివిధ అంశాలపైనా నిక్కచ్చిగా వ్యవహరించాల్సింది. ఉమ్మడి ఎపితో పోలిస్తే ఇప్పుడున్న తెలంగాణ వేయిరెట్లు బెటర్ చెప్పుకోవాల్సిందే. కెసిఆర్‌పై వస్తున్న అవినీతి ఆరోపణలు వేరు..అభివృద్ధి వేరు. ఈ రెంటిని ఒకే గాటన కట్టి చూడరాదు. అవినతికి సంబంధించి ఆధారాలు ఉంటే చూపాలి. నిగ్గు తేల్చాలి. ఇకపోతే విడివడ్డ ఎపిలోతో కూడా సమస్యలను రాజకీయ కోణంలో కాకుండా స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించు కోవాలి. నదీజలాలు కావచ్చు..ఆస్తుల పంపిణీ కావచ్చు..సమస్యలు ఏవైనా చర్చలకు ఆస్కారం ఉండాలి. ఎపి ప్రభుత్వం కూడా కూర్చుని సమస్యలను పరిష్కరించుకనే మార్గాలన వెదకాలి. నదీజలాలు, విద్యుత సమస్యలు తదితర అంశాలను చర్చించుకోవడం మంచిది. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి అనేక ఘట్టాలు ఉన్నాయి. కాళేశ్వరం ఎత్తిపోతలతో పాటు.. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ జలాశయాల నిర్మాణం అతిపెద్ద విజయంగా చూడాలి. వ్యవసాయకంగా ఇవి ఎంతో కీలకభూమిక పోషించేవిగా ఉన్నాయి. మిసన్ భగీరథ, మిషన్ కాకతీయలో అతిశయోక్తులు ఉన్నా..అందులో కూడా కొంత నిజం ఉంది. ఇంటింటికి తాగునీరు వ్యవస్థ అన్నది ఇంకా పూర్తి కాలేదు. దీనిని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఒప్పుకోవాలి. అలాగే చెరువుల పూడికతీత కూడా పెద్ద ఎత్తున ప్రచారం జరిగినంతగా కదలిక లేదు. ఇందులోను అవకతవకలు ఉన్నాయి. వీటిని పరిష్కరించుకోవాలి. నగరంలో ఫ్లై ఓవర్ల నిర్మాణం,రోడ్ల నిమాణంతో ట్రాఫిక్ చిక్కులు తగ్గాయని చెప్పాలి. 9 ఏళ్లలో ఎంత చేయాలో అంతకుమించి చేశారనే చెప్పాలి. ఇకపోతే సచివాలయ నిర్మానంతో మహోజ్వల ఘట్టం ఆవిష్కృతమైంది. సచివాలయాన్ని నిర్మించాలన్న సంకల్పంతో ఎన్నో ఆటెపోటుల్ ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎక్కడ నిర్మించాలన్న దానిపైనా తర్జన భర్జనలు జరిగాయి. అసెంబ్లీని కూడా అధునాతనంగా నిర్మించాలన్న సంకల్పం కెసిఆర్ వ్యక్తం చేశారు. అలాగే అధునాతన కళాభారతి నిర్మాణం కూడా సాకారం కావాల్సి ఉంది. మొత్తంగా సచివాలయ నిర్మాణం చరిత్రలో నిలిచిపోయేలా అత్యాధునిక వసతులతో నిర్మించి.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాల యంగా నామకరణం చేసి.. సీఎం కేసీఆర్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రితో పాటు మంత్రులం దరూ తమ ఛాంబర్లలో కొలువుదీరారు. కీలక దస్త్రాలపై సీఎం కేసీఆర్, మంత్రులు సంతకాలు చేశారు. ముఖ్యంగా కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఫైలుపై ముఖ్యమంత్రి తొలి సంతకం చేయడంతో ఆ ఉద్యోగుల్లో ఆనందం వెల్లివిరిసింది. డబుల్ ఇండ్ల



మార్గదర్శకాలు, బల్దియా పరిధిలో ధూపదీప నైవేద్య పథకం అమలు ఫైళ్లపై ఆయా శాఖల మంత్రులు సంతకాలు పెట్టగా.. ఈ సందర్భంగా అర్చక సంఘాల నేతలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సొంతింటి కల సాకారం చేసుకోబోతున్న పేదల్లో సంతోషం వ్యక్తమైంది. ఇక ట్యాంక్‌బండ్ పరిసరాల్లో సందడి నెలకొంది. సాగర్‌లో సెక్రటేరియట్ నమూనాతో భగీరథ బోటు సందర్శకు లను కనువిందు చేసింది. రాత్రి వేళ..ఆకాశంలో బాణాసంచా మిరుమిట్లు గొలిపితే.. రంగురంగుల విద్యుద్దీ పాల కాంతులతో పాలనా సౌధం దేదీప్యమానంగా వెలిగిపోయింది. తెలంగాణ పునర్నిర్మాణంలో ఇవన్నీ కూడా భాగమే. ఇదే విషయాన్ని కెసిఆర్ తన ప్రసంగంలో స్పష్టం చేశారు. అలాగే ప్రత్యేక రాష్ట్రంగా తొమ్మిదేండ్లలో తెలంగాణ పయనాన్ని సూటిగా, నీటుగా, దీటుగా, ఘాటుగా నివేదించారు. దశాబ్దాలపాటు దారిద్యాన్ని అను భవించిన తెలంగాణ తొమ్మి దేండ్లలోనే సంపన్న రాష్ట్రంగా ఎలా అవతరించిందో ముఖ్యమంత్రి వివరించే ప్రయత్నం చేశారు. ఇక ఎవరు అవునన్నా కాదన్నా విద్యతు సరఫరా విషయంలో దేశంలో తెలంగాణ రోల్ మాడల్ అని చెప్పక తప్పదు. అర్ధరాత్రి పొలాలకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్న దుస్థితి నుంచి.. పగటి పూటనే తెలంగాణ రైతు నీళ్లు పారించుకుంటున్నడు. కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియక జనరేటర్లు, ఇన్వర్టర్లు, కన్వర్టర్లతో గడిపిన దుస్థితి నుంచి నిరంతరాయ వెలుగులతో తెలంగాణ విరాజిల్లుతున్నది. చిన్నపెద్దా పరిశ్రమలకు నిరంతర విద్యుత్ ఊరటనిస్తోంది.అలాగే వైద్యరంగంలో గతం కన్నా ఎంతో పురోగతి సాధించాం. నలువైపులా సూపర్‌స్పెషాలిటీ దవాఖానలు, హెల్త్ యూనివర్సిటీ, మెడికల్ కాలేజీలతో వైద్యరంగం కొత్త పుంతలు తొక్కింది. 33 కొత్త జిల్లాలు, ప్రతి జిల్లాలో కొత్త కలెక్టరేట్లు, కొత్త జిల్లా పోలీస్ కార్యాలయాల ద్వారా పాలనా వికేంద్రీకరణ జరిగింది. నూతన పారిశ్రామి కవిధానం పెట్టుబడులను ఆకర్షింపేదిగా ఉంది. అన్నింటికి మించి యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం నభూతో నభవిష్యత్ అన్నట్లుగా రూపుదిద్దుకుంది. ఇలా అనేక విజయాలు సాధించినా మరెన్నో అపజయాలు కూడా ఉన్నాయి. పేపర్ లీకేజీలు వంటి సమస్యలను అధిగమించాలి. దీనికి విమర్శలతో సమాధానం కాకుండా సమస్యకు కారకులైన వారిని గుర్తించిశిక్షించాలి. నిరుద్యోగ సమస్యకుచెక్ పెట్టాలి. దీనిని అతిపెద్ద సమస్యగా గుర్తించాలి. విమర్శలు ఎన్ని ఉన్నా..ఎలా ఉన్నా సమస్యలను అడ్రస్ చేయడంలో చిత్తశుద్ధి కూడా ముఖ్యమే. దానిని పరిష్కరించే క్రమంలో విమర్శలకు తావీయరాదు. ఎదురుదాడి విధానం సరికాదు. ఇది గుర్తెరిగా సస్యలను పరష్కరించే విధానం ముఖ్యం. పొరుగు రాష్ట్రం ఎపితో కూడా సఖ్యంగా ఉంటూ ముందుకు సాగాల్సిందే. అప్పుడే ఆమోదయోగ్య సిఎంగా కెసిఆర్ మరింతగా రాణిస్తారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## కోటి కొక్కడు

అది బంజారాహిల్స్ రోడ్ నంబర్ 7 ఇల్లంతా జనాలతో కిక్కిరిసి పోయింది. ఇంతలో ఎవరో పెద్దాయన ఖరీదైన కారులో పోలీస్ బందోబస్తు తో వచ్చాడు. జరుగండి ! జరుగండి ! అంటూ ఆయన సహచరులు అతనిని లోపలికి తీసుకొని పోయారు.ఆయన ఎవరో కాదు ఇస్రో చైర్మన్ కమలాకర్ బెడ్ రూం లో ఉన్నశవం ప్రఖ్యాత శాస్త్ర వేత్త అవినాష్ గుండె





పోటు తో మరణించాడు. మొఖం పై కప్పిన తెల్లటి గుడ్డ తీసి చూశాడు.ఆయన తో కలసి పనిచేసిన రోజులు నెమరు వేసుకొంటూ వచ్చే కన్నీరును ఆపుకోలేక పోయాడు బెడ్ పక్కన కొడుకు సతీశ్ 25 సంవత్సరాల కుర్రాడు, ఎక్కి ఎక్కి ఏడుస్తున్నాడు. తల్లి కస్తూరి

కొడుకును ఒదార్చుతుంది సతీష్ బుజం పై చేయి వేసి మీ డాడీ అకస్మాత్తుగా వెళ్లి పోవడం

దేశానికే తీరని లోటు శాస్త్ర వేత్తలకు ఆయనే స్ఫూర్తి. కొత్త ప్రయోగాలు చేసి అంతరిక్షం లోకి ఉపగ్రహాలు పంపడంలో సఫలీకృతుడు అయినాడు.

ఆయన ఆత్మ కు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి మనసారా కోరు కొంటున్నాను అన్నాడు ఆ పెద్దాయన వెంటనే సతీశ్ "ఇంతకు ఆత్మ ఉంటేగా దానికి శాంతి ఉండేది "అన్నాడు

తండ్రికి తగిన తనయుడు"" అనుకొన్నాడు మనసులోనే అది సరే కానీ "చచ్చిన మనిషిని గదిలో ఎందుకు పెట్టారు అరిష్టం కదా ! ఆరు బయట పరుండబెట్టండి అన్నాడు." అన్నాడు ఆ పెద్దాయన. భూజు పట్టిన ఆచారాలను పట్టుకొని వేలాడే మీ లాంటి వారు ఉండ పట్టే దేశము శాస్త్రీయం గా ముందుకు వెళ్లడం లేదు .ఇంతకు అరిష్టం ఎక్కడా ? మీ మనసులో తప్ప ! రేపు నీవు పోతే నీవు ప్రాణముగా చూసుకునే నీ బెడ్ రూంలో నీ శవం కూడా ఉంచరు ఇల్లు వదలి లి పెట్టి కూడా పోతారు. చెడ్డ ఆచారం సమాజాన్ని పట్టి పీడిస్తుంది. మీరు ఇస్రోకు చైర్మన్ అయి ఉండి సైన్స్ ను అవమాన పరుస్తున్నారు. ఇటువంటి అశాస్త్రీయ మైనవి నమ్మడం మీ హోదాకు సరైంది కాదు అన్నాడు సతీశ్.

తల్లి కస్తూరి కూడా కొడుకు మాటను సమర్థించి దురాచారాలను ఆచరించే వారికి అందరి ముందే చెంప దెబ్బ పెట్టింది ఇంకొక అడుగు ముందుకు వేసి ఇలా చెప్పింది".నా కొడుకు కడుపులో ఉన్నప్పుడు సూర్య చంద్ర గ్రహణాల సమయములో బయటకు వచ్చి చూశానని అయినప్పటికీ కడుపులో ఉన్న బిడ్డకు ఏమి కాలేదని అంతా జన్యు ప్రభావమే తప్ప గ్రహణం పట్టడడం అనేది ఒక మూఢ నమ్మకమని రుజువు చేశాను.

వెంటనే ఆయన ముఖం కంద గడ్డ గా మారింది ఆయన విజ్ఞానం వెక్కిరించింది. తప్పు చేసినట్టుగా మనసులో మదన పడి వెంటనే అక్కడినుండి వెనుతిరిగి పోయాడు ఆ పెద్దాయన. అవినాశ్ కు హేతువాదం తర్కం మానవీయ విలువలు పౌర హక్కుల అంటే ఎంతో ఇషపడే వాడు. శాస్త్రీయంగ రుజువు చేసిన సత్యాలను మాత్రమే దృఢముగా నమ్మే వాడు. తండ్రి అభీష్టం మేర ఎలాంటి ఆచారాలు లేకుండా దహన క్రియలు పూర్తి గావించాడు

బ్రాహ్మణ కుటుంబములో పుట్టినప్పటికీ భిన్న మైన ఆలోచనలు భిన్న మైన పనుల తో అవినాష్ సంచలనం సృష్టించాడు.పుక్కిటి పురాణాలు నమ్మే వాడు కాదు .లోతుగా ప్రశ్నించే తత్వం ఏదో తెలుసుకోవాలనే తపన ఆరాటం ఆయనను ఎప్పుడు వెంటాడేది. నోబుల్ ప్రైజ్ పొందిన శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు వారు కనుగొన్న సిద్దాంతాలు ఔపోషణ పట్టాడు అదే ఆయన జీవితమును మలుపు తిప్పినాయి.కులాలు మతాలు వర్ణాలు మనిషి సృష్టించుకొని మారణ హోమం చేస్తున్నారు.ఇది చరిత్రచెప్పిన సత్యం శాస్త్రీయ చరిత్ర లేని మత గ్రంథాలకు పవిత్రత ఆపాదించడం వ్యతిరేకించాడు.

సృష్టి రహస్యాలను చేధించి సత్యాలను కనుగొన్న శాస్త్ర వేత్తలను చర్చ్ మత పెద్దలు హింసించడం ఖండించే వాడు. మానవత్వాన్ని మంట గలుపుతున్న ఘోరాలను సభలలో సమావేశాల్లో ఉతికి ఆరేసే వాడు ,"తర్కం హేతువాదం "పరిశోధనలు" ఉన్నప్పుడే విశ్వ రహస్యాలు తెలుస్తాయని ప్రపంచానికి చాటి చెప్పిన యుగ పురుషులు కోపర్నికస్ న్యూట్రాన్ డార్విన్ లాంటి శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చేవాడు. గుడ్డిగా అనుకరించే విద్యావేత్తలకు గుణపాఠం చెప్పేవాడు. తన మనోభావాలతో ఏకీభవించిన మాదిగ కులానికి చెందిన కస్తూరిని అమావాస్య రోజే త్రికరణ శుద్ధిగా జీవిత భాగస్వామి గా చేసుకొన్నాడు కాకుల్లా అరిచే లోకాన్ని పట్టించుకోలేదు .కులం తో కుళ్ళి పోయిన సమాజానికి ఆదర్శంగా నిలిచాడు.ఒక్కగా నొక్క కొడుకు సతీశ్ కు మనిషి కులం మనిషి మతం గురించి మనిషి పుట్టు పూర్వోత్తరాల గురించి అన్ని మతగ్రంథాల సారాంశమును అరటి పండు తొక్క ఒలిచి నోట్లో పెట్టినట్లు విడమరిచి విశ్లేషించి చెప్పేవాడు. మనిషి ఎవ్వరు అంటే మనిషి ఆలోచనే రూపమే అని చెప్పి రుజువు చేసిన గొప్ప శాస్త్రవేత్త దార్మికుడు సామాజిక వేత్త అవినాష్ . మనిషి మేధస్సుకు కన్న గొప్ప శక్తి ప్రపంచములో ఏమి లేదని నొక్కి వక్కాణించాడు దాని ఫలితమే నేటి హైటెక్ యుగమని తేల్చి చెప్పాడు.పూర్తి చేయని ఆయన ఆశయాలు కొడుకు సతీష్‌తో నెరవేరు తాయని తన భార్యతో ఎప్పుడు అంటూ ఉండేవాడు.

చితికి నిప్పంటించి వచ్చి 15 రోజులు గడచిన కర్మలు ఎందుకు చేయడం లేదని పెద్దలు వేసిన ప్రశ్నలకు ఈ విధముగా సమాధానం చెప్పాడు." మా డాడీ ది మానవ కులం మానవ మతం .చేసే శ్రాద్ధ ఖర్మలు చచ్చిన వారికి ఎలా చేరుతాయి.కరెంట్ పోయినట్లు ప్రాణం పోయింది .ఇంకా శరీరానికి సంబంధం లేనే లేదు.కట్టు కథలు అల్లి పొట్ట పోసుకోవడానికి బ్రాహ్మణులు చేసిన పెద్ద నిర్వాకం .ఇది డాడీ ఇష్టప్రకారమే జరుగుతుంది. అవినాష్ జీవిత బాగస్వామి కస్తూరి కూడా కొడుకు తో వంత పాడింది. అంతే ఇంకా ఎవ్వరు కూడా వారిని ప్రశ్నించడానికి ధైర్యం చేయలేక పోయింది.

సమాజములో ఉన్న కుళ్ళును దులుపుటకు ప్రజా సేవ చేయుటకు కలెక్టర్ కావడమే ధ్యేయముగా పెట్టుకొని ప్రణాళిక ప్రకారం అనుకున్నది సాధించాడు సతీష్.అనాథ ఆశ్రమములో పుట్టి పెరిగిన దిక్కు లేని గిరిజన యువతిని రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నాడు. తిథి వార నక్షత్ర లగ్న బలాలలు వేదమంత్రాల తో సంబంధం లేకుండా నే తల్లి కస్తూరి ఇద్దరినీ ఒక్కటి చేసింది.ఆమె మనోభావాలకు అద్దం పట్టినట్లే ఆమె చర్యలు ఉండేవి.

డాడీ కోరిక మేర మనిషి కులం మనిషి మతం స్థాపించి, మాన వులంతా ఒక్కటే అని వర్ణ భేదాలు లేవని ఘంటా పథం గా చెప్పినాడు.

వాస్తు, లేని ఇంటిలో 100 సంవత్సరాలు నివసించి కీర్తి ప్రతిష్టలు పొందిన మహానుభావుల పేర్లు ఉదహరించి చెప్పేవాడు. జ్యోతిష్యం అశాస్త్రీయ మైనదని కబుర్లు కథలు చెప్పి జనాలను మోసం చేసి డబ్బులు వసూలు చేసి బతుకుతున్నారు. ఇది గమనిచదగిన విషయమని చెప్పేవాడు దెయ్యాలు భూతాలు పూనకాలు అన్ని మానసిక రుగ్మతలే నని అవి ఉన్నాయని నమ్మ బలికే వారు తెలివిగా డబ్బులు సంపాదించే వ్యాపారస్తులు మాత్రమే నని వాటిలో ఎలాంటి నిజం లేదని విశ్లేషించి చెప్పేవాడు గుడ్డి అనుకరణ ఉండకూడదని అసలే జీవితం చిన్నది మూఢనమ్మకాలతో ఇంకా చిన్నదిగా చేసుకొవడం తగదని హితవు పలికాడు. ఆధ్యాత్మిక ముసుగులో ఆశ్రమాలలో ప్రార్థన మందిరాలలో మాన భంగాలు, హింసలు

లైంగిక వేధింపులు చోటు చేసుకోవడం సోషల్ మీడియా కోడై కూస్తునే ఉంది. అమానుష సంఘటనలు పునరావృతం కాకుండా యువ కులు నడుం బిగించాలని ఉపన్యాసాలు ఇచ్చేవాడు. సమాజంలో ఉన్న కుళ్ళును ఎత్తి చూపుతూ ఆయన రాసిన వ్యాసాలు ప్రముఖ దిన వార పత్రికలలో ప్రత్యక్షమయ్యేవి. వాటిని స్పందించిన పాఠకులు ఫోన్లు చేసి అభినందనలు చెప్పే వారు. విజ్ఞాన వేదికలు పట్టణాల్లో పల్లెల్లో పెట్టీ మూఢ నమ్మకాలు బూటకమని రుజువులు చేసేవాడు. నిరంతర బోధనలతో సమాజములో మార్పు రావడం కూడా గ్రహించాడు. దేశములోనే వెనుకబడి ఉన్న కొమురం భీమ్ జిల్లా ను

అన్ని కోణాల్లో అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందినాడు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రధానము చేసి ఘనముగా సత్కరించింది.

– పూసాల సత్యనారాయణ
హైదరాబాద్, 9000792400

## సమాజ సేవలో మమేకమైన పద్మజా నాయుడు

### మే 2...పద్మజా నాయుడు వర్ధంతి

పద్మజా నాయుడు (నవంబర్ 17, 1900 — మే 2, 1975) స్వాతంత్ర్య సమర యోధురాలు, కవయిత్రి, సుదీర్ఘ కాలం పాటు గవర్నర్ గా పని చేసిన మహిళ. ఆమె హైదరాబాద్‌లో జరిగిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సంయుక్త వ్యవస్థాపకురాలు. పురుషుల ఆధిపత్య ప్రజా రంగంలో, సామాజిక సేవకురాలిగా, రాజకీయ నాయకురాలిగా, పాలకురాలిగా ప్రత్యేక గుర్తింపు పొందారు.



పద్మజా నాయుడు 1900 నవంబర్ 17న హైదరాబాద్‌లో జన్మించారు. ఆమె (బెంగాలీ) తల్లి ప్రఖ్యాత కవి, భారత స్వాతంత్ర్య సమర యోధురాలు సరోజిని నాయుడు. ఆమె (తెలుగు) తండ్రి ముత్యాల గోవిందరాజులు నాయుడు వైద్యుడు. ఆమెకు జైసూర్య, లీలమణి, ఆదిత్య, రణధీర అనే నలుగురు తోబుట్టువులు.

పద్మజా నాయుడు పెద్దగా చదువు కోలేదు. చిన్ననాడు చేరిన మహబూబియా బాలికల ఉన్నత పాఠశాలలో నాలుగేళ్ళు మాత్రమే చదివారు. బాల్యంలో తరుచుగా అనారోగ్యానికి గురికావడంతో ఆమె చదువు సరిగా సాగలేక పోయింది. ఆమె నేర్చుకున్న విద్య, సంస్కారం అంతా తన తల్లి వివాసమైన గోల్డెన్ థ్రెషోల్డ్‌కు వచ్చి పోయే వారి మధ్యే సాగి పోయింది.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వర్క్స్ శాఖను ఏర్పాటు చేసి ఆమె పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారు. ప్రజారోగ్య పరిరక్షణకై ఆమె ఎంతో మంది ముస్లిం స్త్రీలను సభ్యులుగా చేర్చుకొని ప్లేగు రిలీఫ్ కమిటీని ఏర్పాటు చేశారు. పౌరుల స్వేచ్ఛ కొరకు, జాగిర్దారీ వ్యవస్థకు వ్యతిరేకంగా స్థాపించ బడిన స్వదేశీ లీగ్ అనే సంస్థకు అధ్యక్షురాలిగా పనిచేశారు. ఆ సంస్థ ఆధ్వర్యంలోనే, ఆమె తన సంపాదకత్వంలో 'వన్ వరల్డ్' అనే పత్రికను నడిపారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో సామ్యవాద సిద్ధాంతానికి ప్రభావితులైన కొందరు ఉస్మానియా విద్యార్థులు కామ్రేడ్స్ అసోసియేషన్ స్థాపించగా, సంస్థకు పద్మజా నాయుడు సహకారాన్ని అందించారు. 1935లో ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ఏర్పడి నప్పుడు, రైతుల దుర్భర పరిస్థితులను ప్రభుత్వం దఋష్టికి తీసుకు రావడానికి ఏర్పడిన హైదరాబాద్ సహాయక సంఘానికి ఆమె అధ్యక్షురాలుగా వ్యవహరించారు. అనేక ప్రాంతాలు పర్యటించి, భాధితులకు తక్షణ సహాయం అందేలా ఏర్పాట్లు చేశారు.

1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గని జైలుకు వెళ్ళారు. అప్పటికి మహిళలకు ప్రత్యేకమైన జైళ్ళు లేకపోవడం, పలుకుబడి కలిగిన కుటుంబానికి చెందిన వారు కావడం మూలాన ఆమెను హయత్ నగర్ లోని బేగం గారి దేవిడిలో సకల సౌకర్యాలు కలిగిన రాజభవనంలో నిర్బంధించారు. దానికి ఆమె సంతోషించక తనతో పాటు అరెస్ట్ అయిన తక్కిన మహిళలకు ఎందుకు ఆ వసతులు కల్పించలేదని ప్రశ్నించారు. చైనా యుద్ధ సమయంలో ఆమె తనకున్న విలువైన బంగారు ఆభరణాలను నేషనల్ డిఫెన్స్ ఫౌండేషన్ కు సమర్పించారు. భారతదేశం నుండి " క్రమబద్ధమైన బ్రిటీష్ ఉపసంహరణ" కోరుతూ మహాత్మా గాంధీ ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గన్నారు. ఖాదీ గురించి గాంధీ సందేశాన్ని విస్తఅతంగా వ్యాప్తి చేసేందుకు, విదేశీ వస్తువులను బహిష్కరించడానికి కఅషి సల్పారు.

పద్మజా నాయుడు భారత రాజ్యంగ సభకు 1950 లో ఎన్నికై రెండేళ్ళు ఆ పదవిలో కొనసాగారు. ఆ తరువాత ఆమె 1956 నుండి 1967 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నరుగా పనిచేశారు. స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా తల్లితో పాటు పనిచేసిన పద్మజ, 21 యేళ్ల వయసులోనే హైదరాబాదులో భారత జాతీయ కాంగ్రెస్ సహ వ్యవస్థాపకురాలు అయ్యారు. స్వాతంత్ర్యానంతరం పద్మజా నాయుడు పార్లమెంటుకు ఎన్నికైనారు. కానీ అనారోగ్యం వల్ల రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తరువాత పశ్చిమ బెంగాల్ గవర్నరుగా పని చేశారు. అర్ధ శతాబ్దానికి పైగా ఉన్న ఆమె ప్రజా జీవితంలో, స్వచ్ఛంద సేవలో ఔత్సాహికురాలై, ఆమె మానవ సంక్షేమ నిర్దేశిత, అంతర్జాతీయ మానవతా సంస్థ రెడ్‌క్రాస్ సొసైటీ తో సంబంధం కలిగి ఉండేది. బంగ్లాదేశ్ శరణార్థుల సహాయచర్యలప్పుడు భారత రెడ్ క్రాస్ సంస్థ ఛైర్ పర్సన్ గాను పని చేసి, ప్రముఖ పాత్ర పోషించారు. పద్మజా నాయుడుకు భారత్ సేవక్ సమాజ్, అఖిల భారత హస్తకళల బోర్డు, నెహ్రూ స్మారక నిధి వంటి సంస్థలతో అనుబంధం ఉండేది.



–ఆర్కె సంగనభట్ల
9440595494

పద్మజ తన కవితా సంకలనం "ది ఫెదర్ ఆఫ్ డాన్" పేరుతో 1961లో ప్రచురించారు. 1975లో పద్మజా నాయుడు స్మఅత్యర్ధం డార్జిలింగులోని జంతు ప్రదర్శన శాలను పద్మజా నాయుడు హిమాలయ జంతు ప్రదర్శన శాలగా మార్చగా, నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ప్రారంభోత్సవం చేశారు. పద్మజా నాయుడు తన తల్లి (సరోజిని నాయుడు) నివాసం ది గోల్డెన్ థ్రెషోల్డ్‌ను 1970 లలో హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి (యుఒహెచ్) అప్పగించారు.

భారతజాతికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆమెకు పద్మవిభూషణ్ పురస్కారం లభించింది. పద్మజా నాయుడు 1975 మే 2 న పరమపదించారు.

## శాంతి కృషిలో చైనాకు పెరుగుతున్న మద్దతు

ఉక్రెయిన్‌కు ఆయుధాలను సరఫరా చేసిన దేశాలలో ఫ్రాన్స్ ఒకటి, తన పొరుగు దేశానికి వ్యతిరేకంగా మాస్కో సైనిక చర్య 'అకారణంగా జరిగింది' అనే వాషింగ్టన్ వాదనకు మద్దతు ఇచ్చింది. అమెరికా, దాని మిత్ర దేశాలు రష్యాపై చేస్తున్న విస్తృత పరోక్ష యుద్ధంలో ఫ్రాన్సు భాగంగానే వుందని



రష్యా భావిస్తోంది. ఉక్రెయిన్ తనదిగా చెప్పుకునే భూభాగాల్లో రష్యన్ దళాలు ఉన్నంత కాలం కాల్పుల విరమణ లేదా శాంతి చర్చలు సాధ్యం కాదని పదేపదే తోసి పుచ్చుతున్నది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పదవిలో ఉన్నంత కాలం మాస్కోతో చర్చలు జరపడం చట్ట విరుద్ధం అన్న చట్టంపై అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ సంతకం చేశారు.

ఫ్రెంచ్ శాంతి ప్రణాళిక గురించి తమకు తెలియదని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ చెప్పగా, క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రిపెస్కోవ్ కూడా విలేకరులతో మాట్లాడుతూ మాక్రాన్ చొరవపై మాస్కో వద్ద ఎటువంటి సమాచారం లేదని చెప్పారు. గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్ వద్ద చైనా, ఫ్రెంచ్ నాయకుల మధ్య చర్చల తరువాత, రష్యా, ఉక్రెయిన్ రెండింటి 'సహేతుకమైన భద్రతా ఆందోళనలను గౌరవించాలని చైనా నాయకుడు పునరుద్ఘాటించారు. అమెరికా ప్రతిపాదించిన 'ఉక్రెయిన్ విజయం' తీర్మానాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ ఉన్నత సలహాదారు మిఖాయిల్ పొడోలియాక్ ప్రశంసించారు. కీవ్‌ను నాటోలో చేర్చుకోవడం ద్వారా, దాని యుద్ధ లక్ష్యాలను ఆమోదించడం ద్వారా 'చారిత్రక తప్పిదాన్ని' సరిదిద్దుకోవడానికి వాషింగ్టన్ ప్రయత్నిస్తోందని ఆయన అన్నారు.

1994 బుడాపెస్ట్ మెమోరాండం ప్రకారం మాస్కోకు అణ్వాయుధాలను తిరిగి ఇవ్వడానికి ఉక్రెయిన్ అంగీకరించినందున మాస్కో నుండి రక్షించడానికి యుఎస్ బాధ్యత వహిస్తుందని కీవ్ చాలా సంవత్సరాలుగా ఆశిస్తోంది. అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ఈ నెల ప్రారంభంలో ఐరిష్ బ్రాడ్ కాస్టర్ ఆర్టీఈకి ఇచ్చిన ఇంటర్వ్యూలో దీనికి క్షమాపణలు చెప్పారు. ఈ ఆయుధాగారం ఉక్రెయిన్‌ది కాదని, సోవియట్ యూనియన్‌కు చెందినదని, దీనికి రష్యా ఏకైక వారసుడిగా గుర్తించబడిందని పేర్కొంది. యు.ఎస్ విధానం ఉక్రెయిన్ 1991 సరిహద్దులను పునరుద్ధరిస్తుందని, రష్యా నష్టపరిహారం చెల్లించాలని, దాని నాయకత్వాన్ని యుద్ధ నేరాల కోసం విచారించాలని ప్రకటించింది. ఈ వివాదంలో తాము పాల్గొన లేదని అమెరికా వాదిస్తుంది, కానీ గత ఏడాదిలో కీవ్‌కు 100 బిలియన్ డాలర్లకు పైగా ఆర్థిక సైనిక సహాయాన్ని అందించింది. ఐరోపాలోని నాటో దళాల అమెరికా జనరల్ కమాండింగ్ జనరల్ క్రిస్టోఫర్కవోలి వాగ్దానం చేసిన యుద్ధ వాహనాల లో 98% ఇప్పటికే పంపిణీ చేయబడ్డాయని చెప్పారు. ఉక్రెయిన్ అధ్యక్షుని సలహాదారు మిఖాయిల్ పొడోలియాక్ మాట్లాడుతూ 'కౌంటర్ అఫెన్సివ్' కోసం ఉక్రెయిన్‌కు ఇంకా మరిన్ని ఆయుధాలు, పరికరాలు అవసరం అంటాడు.

ఎదురుదాడి విఫలమైతే ఉక్రెయిన్ పాశ్చాత్య మద్దతు కోల్పోయే ప్రమాదం వుందని న్యూయార్క్ టైమ్స్ హెచ్చరిస్తోంది. ఈ నిరాశాజనక పరిణామం కీవ్ మద్దతుదారులను శాంతి కోసం చర్చలు జరిపేందుకు ఒత్తిడి చేస్తోందని ఆ వార్తాపత్రిక అంచనావేసింది. పెంటగాన్ లీక్స్‌లో భాగంగా పంచుకున్న రహస్య పత్రాల ప్రకారం యు.ఎస్, దాని మిత్ర దేశాలు తొమ్మిది యూనిట్లకు శిక్షణ ఇవ్వడంలో సహాయపడ్డాయి, సైనికులకు పాశ్చాత్య దేశాలు అందించిన పరికరాలను ఉపయోగించడం, జర్మనీలోని అమెరికన్ సైనిక సౌకర్యాలలో వ్యూహాత్మక సలహాలను స్వీకరించడం నేర్పించారు. ఉక్రెయిన్ మద్దతుదారులు ప్రతిపాదిత దాడి కోసం ఇంటెలిజెన్స్‌ను కూడా అందించాలని భావిస్తున్నారు. ఈ విధంగా నాటో కూటమి యుద్ధం కొనసాగేలా ఏర్పా ట్లు చేస్తున్నది. చైనా మొదటి నుంచి రష్యా, ఉక్రెయిన్ సహా ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, ఇతర యూరోపియన్ శక్తులతో మంచి సంబంధాలను, మాటామంతీ కొనసాగిస్తోంది. అమెరికాతోను, బ్రెజిల్ వంటి ఇతర వర్ధమాన శక్తులతో కూడా సమాచారం మార్పిడి చేసుకుంటోంది.

## జ్ఞాన భండారం మనిషి మస్తిష్కం..! (ఆధ్యాత్మికం)

జ్ఞాన భండారం మనిషి మస్తిష్కం.కరుణ కురిపించేవి కళ్లు,మంచి బోధనలు చేసేది నోరు,సేవలు చేసేవి చేతులు, రక్షణ కల్పించేవి బాహువులు, అక్కున చేర్చుకునేది హృదయం.శక్తిని, యుక్తిని, అనురక్తిని ఇచ్చేవి ఇతర అవయవాలు. వీటన్నింటి మూలాలు పాదాల్లో కేంద్రీకృతమై ఉంటాయని వైజ్ఞానిక శాస్త్రం చెబుతోంది.ఆ పాదాలు ఎల్లవేళలా భూమితో అనుసంధానమై ఉంటాయి.అన్ని శక్తులకు ఆలవాలమైన భూమి నుంచి నిత్యం వెలువడే సానుకూల తరంగాలు పాదాల్లోనే నిబిడీ కృతమై ఉంటాయి. అంటే పాదాలు మనిషిలోని అన్ని శక్తులకూ ఆలంబనలు. అందుకే పాదాలకు నమస్కరిస్తే మూర్తీభవించిన అన్ని లక్షణాలకూ ఏకకాలంలో నమస్కారం చేసినట్టే.అథర్వణ వేదంలో పాదనమస్కార విధులు, ప్రయోజనాల వివరణ ఉందన్నది వేదవేత్తలు చెబుతున్న మాట.పెద్దలు మనకంటే ఎక్కువ కాలం ఈ భూమిపై జీవించారు.ఎక్కువ జ్ఞానాన్ని, అనుభవాన్ని గడించారు. అనేక శక్తులను కూడగట్టుకున్నారు. కాబట్టి,వారి పాదాలకు గౌరవ సూచకంగా నమస్కరిస్తే,వారి మార్గాన్ని అనుసరిస్తున్నా మనే సంకేతాన్ని వారికి ఇచ్చినట్లు అవుతుందిఅది నిరహంకార తత్వానికి నిదర్శనం.

# పునర్నిర్మాణం పేరుతో వంచన

**ఎందరికి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్**

**7న ఛలోహైదరాబాద్.. తెలంగాణ భరోసా సభ**

**సిఎం కెసిఆర్ తీరుపైమండిపడ్డ బీఎస్పీ నేత ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్**

**నల్లగొండ,మే1,(ప్రజా మంటలు):** తెలంగాణ పునర్నిర్మాణం అంటే కూలిపోయే ప్రాజెక్టులు కట్టడమా అని బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. పునర్నిర్మాణం అంటే అంటే ఒక తరాన్ని కాపాడాలన్నారు. సిఎం తెలంగాన పునర్నిర్మానంపై చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ప్రజలకు ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. కొత్త సచివాలయంలోకి మీడియాను ఎందుకు అనుమతించలేదో వివరించాలన్నారు. దళితబంధు విషయంలో ఒక్కోఎమ్మెల్యే మూడు లక్షలు కమిషన్ తీసుకుంటున్నా...సీఎం కేసీఆర్ ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. ఈ స్కీంలో వెయ్యి కోట్లు కుంభకోణం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసి అబద్దాలు చెప్పే సీఎం అవసరంలేదన్నారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న తెలంగాణ బిడ్డల్ని ఓదార్చేందుకు బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి తెలంగాణకు వస్తున్నారని బీఎస్పీ నేత తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో ఆరునెలల క్రితం 160 గ్రామాలకు గాను 139 గ్రామాలు తిరిగానని బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మే 7న జరిగే ఛలో హైదరాబాద్ తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ అంబేద్కర్ పేరుతో సచివాలయాన్ని ప్రారంభించిన కేసీఆర్... తెలంగాణ పునర్నిర్మాణం పేరుతో వంచిస్తున్నారని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో మునుగోడును కేటీఆర్ దత్తత తీసుకుంటానని ఆ తరువాత మర్చిపోయారని అన్నారు. గట్టుపల్ పార్మా కంపనీని రద్దు చేస్తున్నామని ఇప్పుడు మాట తప్పారని బీఎస్పనేతలు అన్నారు. జూనియర్?, డిగ్రీ కాలేజీల హామీ, రాచకొండ పోడు భూముల సమస్య,చండూర్ రెవెన్యూ డివిజన్ వంటి అంశాలు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయన్నారు. ఉప ఎన్నికల్లో నాయకులు ఇచ్చిన హామీలు పత్రిక ప్రకటనలుగా మిగిలాయన్నారు. సోలిపురం బ్రిడ్జి పూర్తి చేస్తామన్న హామీని ఎందుకు అమలు చేయలేదన్నారు.

# చిన్నారి కిడ్నాప్ కథ సుఖాంతం

**పాపను ఎత్తుకెళ్లిన దంపతుల నుంచి చిన్నారికి విముక్తి**

**సిద్దిపేట,మే1,(ప్రజా మంటలు):** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో అపహరణకు గురైన నాలుగేండ్ల చిన్నారి ఆచూకీ లభ్యమైంది. చిన్నారిని అపహరించినదంపతులను పోలీసులు సోమవారం ఉదయం హైదరాబాద్‌లో గుర్తించి.. చిన్నారిని సురక్షితంగా రక్షించారు. దౌల్తాబాద్‌కు చెందిన బర్ల మమత, ప్రభాకర్ దంపతుల నాలుగేండ్ల కుమార్తె బర్ల శైలజ ఆదివారం ఉదయం తాత ఎల్లయ్యతో కలిసి కిరాణా దుకాణానికి వెళ్లింది. అక్కడ ఎల్లయ్య సరకులు తీసుకునే పనిలో చిన్నారిని గమనించలేదు. పనిపూర్తయిన తర్వాత చూడగా అక్కడ పాప కనిపించలేదు. దీంతో ఆందోళన చెందిన ఎల్లయ్య చుట్టుపక్కల అంతా వెతికినా పాప ఆచూకీ లభించలేదు. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. చిన్నారి కోసం గాలింపు చేపట్టిన పోలీసులు కిరాణా దుకాణం సమీపంలోని సీసీకెమెరాలను పరిశీలించగా దంపతులు పాప చెయ్యి పట్టుకొని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు వెళ్తున్నట్లు కనిపించింది. అక్కడి నుంచి గజ్వేల్ పట్టణానికి, ఆ తరువాత హైదరాబాద్ బస్సు ఎక్కినట్లు గుర్తించారు. ఈ క్రమంలో దంపతులను సోమవారం ఉదయం హైదరాబాద్‌లో గుర్తించి చిన్నారిని సురక్షితంగా రక్షించారు.

# మూసీకి వరదపోటు

**పలుచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం**

**నల్లగొండ,మే1,(ప్రజా మంటలు):** మూసీ నదికి వరద పోటెత్తింది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మూసీ నదికి వరద పరవళ్లు తొక్కుతోంది. మూసీ ప్రాజెక్టు ఇన్‌ఎ÷-లో 1,860 క్యూసెక్కులుగా ఉంది. మూసీ ఉపనది బిక్కేరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో సోలిపేట వద్ద ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో గణనీయంగా పెరిగింది.
ఈ క్రమంలో పలు చోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వాహనాలను నిలిపివేశారు. మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 632.7 అడుగులకు చేరింది.సూర్యాపేట, మేళ్లచెరువు, మఠంపల్లి, చివ్వెంల, హుజూర్‌నగర్, పాలకీర్దు మండలాల్లో సోమవారం ఉదయం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఎలాంటి పంట నష్టం జరగలేదని స్థానికులు తెలిపారు.

# కమర్షియల్ సిలిండర్ల ధర తగ్గింపు

**సిలిండర్‌పై రూ.171.50 మేర తగ్గించిన కంపెనీలు**

**న్యూఢిల్లీ,మే1,(ప్రజా మంటలు):** ప్రతి నెల ఒకటో తేదీన ఎల్పీజీ గ్యాస్ ధరల్లో మార్పులు చేస్తున్న ఆయిల్ కంపెనీలు మరోసారి ధరలను తగ్గించాయి. 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధర రూ.171.50 మేర తగ్గిస్తున్నట్లుగా ప్రకటించాయి. దీంతో ఢిల్లీలో



కమర్షియల్ సిలిండర్ ధర రూ.1856.50కు చేరుకుంది. . కోల్‌కతాలో ఈ సిలిండర్ రేటు 1960కు దిగి రాగా, ముంబైలో ఈ సిలిండర్ ధర రూ. 1808గా ఉంది. చెన్నైలో చూస్తే.. ఈ సిలిండర్ ధర రూ. 2021 వద్దక కొనసాగుతోంది. ఏప్రిల్ నెలలో కూడా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర దాదాపు రూ. 350 మేర దిగి వచ్చింది. గృహ అవసరాల కోసం వాడే సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో ఎల్పీజీ ధర రూ.1103కి చేరింది. ముంబైలో అయితే ఈ రేటు రూ. 1112గా ఉంది. ఇంకా చెన్నైలో అయితే రూ. 1118 చెల్లించాలి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. 14.2 కేజీల సిలిండర్ ధరను కొనాలంటే ఇప్పుడు రూ. 1161 చెల్లించాలి. ఏపీలో ఈ రేటు వర్తిస్తుంది. అదే హైదరాబాద్‌లో చూస్తే.. సిలిండర్ ధర రూ. 1155 వద్ద కొనసాగుతోంది. ఈ ధరలకు అదనంగా డెలివరీ చార్జీలు కూడా ఉంటాయి. అన్నీ కలుపుకుంటే రూ. 1200 కు చేరుకుంటుంది.

# బాయిల్డ్ రైస్‌గా తడిసిన ధాన్యం

**ఆదేశాలు ఇచ్చిన మంత్రి గంగుల**

**హైదరాబాద్,మే1,(ప్రజా మంటలు):** అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనుగోలు చేసేందుకు వీలుగా బాయిల్డ్ చేయడానికి జిల్లాలకు ఆదేశాలు జారీ చేసామని రాష్ట్ర పౌర



సరఫరాల శాఖా మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వర్షాలతో తడిసిన మొత్తం 1.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అత్యవసర బాయిల్డ్ కు ఉత్తర్వులు ఇచ్చామని వెల్లడించారు. వర్షాలతో అత్యధికంగా నష్టపోయిన జిల్లాలైన నల్గొండలో 22వేల మెట్రిక్ టన్నులు, కామారెడ్డి, సిద్ధిపేట్, పెద్దపల్లి, సూర్యాపేట కొత్తగూడెంలకు జిల్లాకు 14,706 మెట్రిక్ టన్నులు, నిజామాబాద్‌లో 14,700, కరీంనగర్‌లో 7350, యాదాద్రి, జగిత్యాలల్లో 5000వేల మెట్రిక్ టన్నుల చొప్పున బాయిల్డ్ ఆర్డర్లు ఇచ్చామన్నారు. ఇప్పటివరకూ గత సంవత్సరం యాసంగి కన్నా రెండున్నర రెట్లు అధికంగా ధాన్యం సేకరణ చేశామని అన్నారు. గతేడాది ఇదే రోజున 3.23 లక్షా మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించగా ఈరోజు వరక 7.51 లక్షల మెట్రిక్ టన్నులను సేకరించామన్నారు.ప్రతికూల పరిస్థితుల్లోనూ ధాన్యం కొనుగోళ్లు చురుగ్గా చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకూ 5000 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 40 వేల మంది రైతుల నుంచి 95 వేల లావాదేవీల ద్వారా 7.51 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించామని తెలిపారు. ఈ సమీక్షలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ వి.అనిల్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నయనానందకరం...నారసింహుని చందనోత్సవం...

**భక్తులకు అపురూప నిజరూప దర్శనం..**



కోరిన కోర్కెలు తీర్చే ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నవరాత్రి ఉత్సవాల అంతర్భాగ చందనోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఏడాదికి ఒకసారి మాత్రమే వీలు కలిగే స్వామి నిజరూప దర్శనం ఈ ఏడు భక్తుల సమక్షంలో సాంప్రదాయ రీతిలో జరిగింది.
దక్షిణ కాశిగా, హరిహర క్షేత్రంగా, నవనార సింహ క్షేత్రాలలో ఉత్కృష్టమైనదిగా, బ్రహ్మ విష్ణు మహేశ్వరులకు నిలయంగా, తెలుగు నేలపై పేరెన్నికగన్న గోదావరీ తీరస్థ, ప్రముఖ ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురిలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శ్రీనృసింహుని చందనోత్సవ వేడుకలు సోమ వారం వైభోపేతంగా జరిగాయి. క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీలక్ష్మీనరసింహ నవరాత్రి ఉత్సవాలలో అంతర్భాగంగా, దేవస్థానం లోని ప్రధానాలయాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ స్వాముల దేవాలయాలలో సాంప్రదాయ, వేదోక్త ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. వేద మంత్రాలతో మంగళ వాద్యాలతో అర్చకులు, పవిత్ర జలాలను తెచ్చి స్వామి వారలను అభిషేకించారు. దేవస్థానం ఎసి, ఇఓ సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రామయ్య, సభ్యుల పర్యవేక్షణలో, సిబ్బంది సహకారంతో, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ ఆచార్యత్వంలో, వివిధ ప్రధానాలయాల అర్చకులు, వేదవిదులైన పండితులచే విధివిధాన వేదోక్త సాంప్రదాయ పూజాదికాలు నిర్వహించారు. పంచోపనిషత్ యుక్త అభిషేకాదులు, రామాయణ, భారత, భాగవతాది పురాణ పారాయణాలు, శ్రీసూక్త, లక్ష్మీసూక్త సంపుటీకరణలు, లక్ష్మీ నరసింహ సహస్ర నామార్చనలు, కల్పోక్త న్యాస పూర్వక ప్రత్యేక పూజలో నరించారు. వేద విదులు రమేష్ శర్మ, ముత్యాల శర్మ, ఉప ప్రధాన అర్చకులు శ్రీ నేరేళ్ళ శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చార్యులు, చిలుక ముక్కు రమణాచార్యులు, నంబి నరసింహ మూర్తి, బొజ్జ సంతోష్ శర్మ, బొజ్జ సంపత్ శర్మ , బొజ్జ రాజగోపాల్ శర్మ, నేరెళ్ళ వంశీ కృష్ణ, చక్రపాణి కిరణ్, నేరెళ్ల విజయ్, నంబి అరుణ్ తదితరులు ఉపనిషత్యుక్త దశ శాంతులతో ఘనంగా చందనోత్సవాన్ని నిర్వహించారు. హిరణ్య కశిపుని సంహరించి, ఆగ్రహావేశాలతో ఉన్న ఉగ్రనారసిహుని శాంతింప జేస్తూ, చల్ల పరిచేందుకు కేసరి వర్ణ చందన లేపన తాపనం చేయడం అనవాయితీగా, అనాదిగా క్షేత్రంలో ఆచరిస్తున్న సదాచార నేపథ్యంలో ఉదయం "గంధద్వారాం దురా దర్శాం "అంటూ వేదమంత్రో చ్చారణల మధ్య నిర్వహించిన స్థానిక దైవాల చందనోత్సవ వేడుకల సందర్భంగా ఉగ్ర, యోగానంద నారసింహుల నిజరూపాల దర్శనాలు జరిగాయి.



-ఆర్కె సంగనభట్ల
9440595494

దేవాదాయ శాఖ అను మతులకు అనుగుణంగా భక్తులకు కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం కల్పిస్తూ, సంప్రదాయ రీతిలో కార్యక్రమాలు నిర్వహించారు. ఆన్ లైన్ ద్వారా డబ్బులు చెల్లించిన భక్తుల గోత్ర నామాలతో సంకల్పం చేసి పూజాదులు నిర్వహించారు.







# బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవం

**శ్రీ రాధా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన వేణుగోపాలస్వామి పంచాహ్నిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం**

**జగిత్యాల మే1 (ప్రజా మంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ వీధిలో వేణుగోపాల స్వామి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ రాధా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన గోపాల స్వామి వారి పంచాహ్నిక బ్రహ్మోత్సవ వేడుకలు సోమవారం ఆలయ



ప్రాంగణంలో ప్రత్యేక వేదికపై ఉత్సవ మూర్తులను వేంచేపు చేయగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య బ్రహ్మోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాలు ఐదు రోజులపాటు ఘనంగా కొనసాగనున్నట్లు ఆలయ ప్రధాన



అర్చకులు నంబి వేణుగోపాల ఆచార్య నిత్య వేదిక కార్యక్రమాల గూర్చి వివరించారు. తొలి రోజు సోమవారం సుప్రభాతం, గ్రామ ప్రదక్షణం, చూర్ణిక ఉత్సవం నిర్వహించి స్వామి వారి ఉత్సవ మూర్తులకు మంగళాస్నానం నిర్వహించారు. సాయంత్రం విశ్వక్సేన ఆరాధన, రక్షాబంధనం, దీక్ష స్వీకారం నిర్వహించారు. ప్రతినిత్యం ఉదయం సాయంత్రం తులసి, పుష్ప, కుంకుమార్చనలు, గ్రహచార దోషములు, తొలగడానికి గ్రహ జపాదులు నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. వైదిక క్రతువులు యజ్ఞాచార్యులు గోవర్ధనగిరి నవీనా చార్యులు దెప్పట శ్రీమన్నారాయణ చార్యులు, కాందూరి ఆచార్య వర్ఛస్, పాంచ జన్య ఆచార్య, నంబి రాంగోపాల్ ఆచార్యులు, సత్యనారాయణ ఆచార్యులు, పార్థసారథి ఆచార్యులు, నృసింహాచార్యులు, విష్ణువర్ధనాచార్యులు, చిలుక ముక్కు సృజనాచార్యులు తో పాటు కార్యక్రమంలో న్యాయవాది రేపల్లె హరికృష్ణ దంపతులతో పాటు గీత సత్సంగ్ కార్యదర్శి పాంపాటి రవీందర్ దంపతులు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు కార్యక్రమం అనంతరం తీర్థప్రసాదాల వితరణతో పాటు ఆశీర్వచనము చేశారు.

# శ్రీరామ మహా యజ్ఞం కరపత్రం ఆవిష్కరణ

**మల్యాల మే1 (ప్రజా మంటలు):** మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 6న శ్రీరామ నామ మహా యజ్ఞం



చేపట్టనున్నట్లు పరిరక్షణ కమిటీ కన్వీనర్ పోసాని సుగుణాకర్ రావు తెలిపారు. ఆంజనేయ స్వామి దర్శనం అనంతరం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుగుణాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణలో ఏ పుణ్యక్షేత్రంలో లేని పచ్చదనంతో కూడిన పర్యావరణం కొండగట్టులో ఉందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా కొండగట్టు క్షేత్రంలో శ్రీరామ నామ మహా యజ్ఞం నిర్వహించాము. గత సంవత్సరం ప్రజల క్షేమం కోసం సుదర్శన యాగం చేసినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కొన్ని నిధులు విడుదల చేశారని, నీటి కొరత, అపరిశుభ్రత వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం కొండగట్టు ఆంజ నేయస్వామి దేవస్థానాన్ని అభివృద్ధి పరచాలని తెలంగాణలో ఎక్కడలేని పకృతి వనరులు పరిసరాలు కొండగట్టులో ఉన్నాయని కొండగట్టును శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీశైలం పుణ్యక్షేత్రాలుగా ఒక ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా తీర్చి దిద్దాలని, ఈ ప్రభుత్వానికి ప్రకటనలు ఇవ్వడం తప్ప అభివృద్ధి లేదని, వేములవాడ క్షేత్రానికి 500 కోట్లు కేటాయించి కేవలం 70 కోట్లకి పరిమితం అయి అభివృద్ధి మధ్యలో నిలిపివేయడం చేయడం జరిగిందన్నారు. ఈ చిత్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ లింగంపల్లి, నాయకులు శంకర్, కిషన్, రవీందర్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

# బ్రహ్మోత్సవాలలో నృత్య విభావరి

**జగిత్యాల మే 1(ప్రజా మంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రం లోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం "మారుత పవిత్ర



"చిన్నారి నృత్యములు మూషిక వాహన మోదక హస్తే, చక్కని తల్లికి చాంగుబలా నృత్యాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమాన్ని ఆసాంతం వీక్షించిన ఆలయ ప్రధాన అర్చకులు నంబివేణుగోపాల ఆచార్య చిన్నారి పవిత్రను ఆశీర్వదించి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు.



ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జ్ఞాన ప్రకాష్, రేపల్లె హరికృష్ణ, టీవీ సూర్యం, పాంపాటి రవీందర్ తది తరులు పాల్గొన్నారు.



# మహిళా కానిస్టేబుల్ వాహనం అదుపు తప్పి గాయాలు చికిత్స పొందుతూ మృతి

**నివాళులర్పించిన జిల్లా ఎస్పీ**

**జగిత్యాల మే1 (ప్రజా మంటలు):** మల్యాల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న 2018 బ్యాచ్ కి చెందిన మహిళా కానిస్టేబుల్ వేదశ్రీ సోమవారం విధి నిర్వహణలో భాగంగా ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మల్యాల సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే ఆమెను జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ మృతి చెందటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎస్పి ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్ళి ప్రమాదానికి గల కారణం అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. అనతరం వేద శ్రీ భౌతిక కాయానికి జిల్లా ఎస్పి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చరు . వేద శ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. వేద శ్రీ కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నివాళులు అర్పించిన వారిలో ఎస్ బి ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రాజు, మల్యాల సి.ఐ రమణమూర్తి, ఎస్సై చిరంజీవి మరియు ఇతర పోలీస్ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# నేటినుంచి నృసింహ జయంతి ఉత్సవాలు

**భారీగా ఏర్పాట్లు చేసిన యాదాద్రి అధికారులు**

**యాదగిరిగుట్ట,మే1,(ప్రజా మంటలు):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మంగళవారం నుంచి నృసింహ జయంతి ఉత్సవాఉల జరుగనున్నాయి. ఈ మేరకు ఆలయ అధి కారులు విస్తృతంతగా ఏర్పాట్లు చేశారు. స్వామి వారి జయంత్యుత్సవాలను వైభవంగా నిర్వహించబోతున్నారు. ఈ క్రమంలోనే ప్రతిరోజూ జరిగే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నిత్య కల్యాణం, శ్రీ సుదర్శన హోమం, బ్రహ్మోత్సవాలను నిలిపి వేస్తున్నట్లు యాదాద్రి ఆలయ కార్యనిర్వాహక అధికారి గీత తెలిపారు. మొక్కు కల్యాణం నిర్వహించే భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. అత్సవాలు పూర్తయిన తర్వాత మే 5వ తేదీ నుంచి నిత్య కల్యాణం, హోమం, బ్రహ్మోత్సవాలు పునః ప్రారంభం అవుతాయని వివరించారు. అనుబంధ పాతగుట్ట ఆలయంలోనూ మే 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు నిత్య కల్యాణం నిలిపి వేస్తున్నట్లు ఈవో చెప్పారు. రోజూ జరిగే పలు సేవలను ఆలయ అర్చకులు నిలిపివేశారు. స్వామి వారి జయంత్యుత్సవాల నిర్వహణ కారణంగానే ఇలా చేసినట్లు ఆలయ అర్చకులు ప్రకటించారు.

# మే డే కార్మికుల దినోత్సవం

**గొల్లపల్లి మే 01 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుండి నల్లగుట్ట వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు జంగిలి ఎల్లయ్య మాట్లాడుతూ



సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంటూ ఆయా శాఖలో పనిచేసే కార్మికులను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత హెల్త్ కార్డ్, పిఎఫ్, ఈఎస్ఐ, సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధ్యక్షుడు సామల వీరాస్వామి, హమాలీ సంఘం, సమ్మయ్య, తడగొండ సురేష్, గాదే అశోక్, చెవులమద్ది రాజయ్య, సిఐటియు నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్ వాడి, ఆశ కార్యకర్తలు ,తాపీ మేస్త్రీలు, ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం చేసిన రవీందర్

**గొల్లపల్లి మే 01 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన చిలుకమాడి శ్రీహరి అనారోగ్యంతో కాలు తీసేయగా వారిని పరామర్శించి



వారి కుటుంబానికి రూ. 5000 ఆర్థిక సహాయం చేసిన ధర్మపురి పార్టీ నాయకులు మద్దెల రవీందర్. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు పురంశెట్టి పద్మ వెంకటేష్, సత్యనారాయణ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు బొడ్డుపల్లి నాగరాజు, తమ్మడబోయిన శివ యాదవ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే జెండా ఆవిష్కరించిన తిరుపతి

**సైదాపూర్ మే 01 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ భవన నిర్మాణ బిల్డింగ్ సెంట్రింగ్ వర్కర్ యూనియన్ సిఐటియు సంఘం అధ్యక్షుడు తిరుపతి మే డే జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు మండల కన్వీనర్ కదిరే రమేష్ మాట్లాడుతూ....



చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక చట్టాల రక్షణకై పోరాడాలని కార్మికులకు ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలని కనీస వేతనం కార్మికుడికి 26 వేల రూపాయలు ఇవ్వాలని అర్హులైన కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పల్ల తిరుపతి ఉపాధ్యక్షులు పోలిశెట్టి అఖిల్, ప్రధాన కార్యదర్శి గాదపాక కార్తీక్, కోశాధికారి పొడిసెట్టి సురేష్, మాజీ అధ్యక్షులు బోయిని శ్రీనివాస్, సభ్యులు రాజు స్వామి, జయంత్ సాయి తేజ, శంకర్, పరుశరాములు, రాజు, అఖిల్ బాబు, నాగరాజు, మహేందర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సైదాపూర్ మే 01 (ప్రజామంటలు):** సైదాపూర్ మండల ఎంపీపీ తెలంగాణ రాష్ట్ర ఎంపీపిల ఫోరం అధ్యక్షులు సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కేకు కట్ చేశారు. అనంతరం



కార్యాలయం ఆవరణలో మొక్కను నాటినారు. అనంతరం వికలాంగులకు వృద్ధులకు బియ్యం పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చంద శ్రీనివాస్ కార్యదర్శి రాములు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజయ్య, రైతు సమన్వయ జిల్లా కమిటీ సభ్యులు రాజేశ్వర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు రాములు, కొమురయ్య, పాపయ్య, ఎంపీటీసీలు ఇందిరా సుధీర్, ఓదేలు, ఎంపీడీవో పద్మావతి, ఎంపీవో సురేందర్ పంచాయతీ కార్యదర్శులు, కార్యకర్తలు ఎలుకపెల్లి రవీందర్, మట్టెల రవీందర్, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, రాజిరెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి రాజకుమార్‌కు "శ్రమ శక్తి" అవార్డు

**ఎల్కతుర్తి మే 01 (ప్రజామంటలు):** రవీంద్ర భారతి హైదరాబాద్ లో జరిగిన మే డే సంబరాల్లో మన హుస్నాబాద్ నియోజకవర్గం తరపున మరియు హనుమకొండ జిల్లా తరపున "శ్రమ శక్తి" అవార్డు వనపర్తి రాజ్ కుమార్ కు దక్కడం ఆనందాయకం. సంతోషకరమైన విషయం. మండలంలోని మండల ప్రజలంతా ఇలాంటి సేవకుడు మండలానికి ఎంతో అవసరమని మండల ప్రజలు కొనియాడారు.



# గురువును మించిన దైవం లేదు

- ఇందుర్తిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- విద్యార్థులతో భోజనం పాటు ఆట.. పాట.. మాట... ముచ్చట ...
- 33 సంవత్సరాల తర్వాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు ...

**చిగురుమామిడి మే 01 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్ఎస్సి 1990-1991 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకొని విద్య నేర్చుకునేందుకు పడిన కష్టాలను పాఠశాల స్థితిగతులను నెమరు వేసుకున్నారు దాదాపు 33 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు ఇంత పెద్ద కార్యక్రమాన్ని దాదాపు 100 మంది పూర్వ విద్యార్థులను ఏకధాటిపై తీసుకువచ్చిన తోటి స్నేహితులను అభినందించారు ప్రభుత్వ పాఠశాలలో చదివి నేడు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ఉన్నత పదవులలో ఉన్న విద్యార్థులను చూసి గురువులు ఆనందం వ్యక్తం చేశారు పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.... గురువును మించిన దైవం లేదు నాడు చదువు చెప్పి తమను ప్రయోజకులను చేసిన గురువులను ప్రధానోపాధ్యాయులు పాదాభివందనం చేసి శాలువాలు మెమొంటోలతో ఘనంగా సత్కరించారు విద్యార్థిని విద్యార్థులు ఆనాటి గురువులు ఒకేచోట ఆటపాట ముచ్చట తో పాటు భోజనం చేసి సరదాగా రోజంతా గడిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణరావు మాట్లాడుతూ.... మండలంలోని అతిపెద్ద సక్సెస్ ప్రభుత్వ పాఠశాల అయిన ఇందుర్తి స్కూల్ కి పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నేటి ప్రభుత్వ ఉపాధ్యాయులు సత్యనారాయణ ఎండి అబ్రరూ పుల్లూరి శ్రీనివాస్, పారువెల్ల గ్రామ సర్పంచ్ తీగల మోహన్ రెడ్డి, ఓగులాపూర్ మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి, సికిందలాపురం మాజీ సర్పంచ్ మేడి కాయల వెంకటేశం,





చీల సతీష్, కొమ్మెర మహేందర్ రెడ్డి, గునుకుల కేశవరెడ్డి, మల్లారెడ్డి, సింగిరెడ్డి రమణారెడ్డి, డాక్టర్ శ్రీను, చెల్పూరి సదానందం, కొక్కుల చంద్రశేఖర్, బురికి లక్ష్మణ్, తోట చంద్రయ్య, చింతపూల తిరుపతి, గాయత్రీ నాగరాజ్, నడిగోటు లక్ష్మణ్, దూస శ్రీనివాస్, మంద స్వామి, మహిళ విద్యార్థులు, ఆనాటి అటెండర్లు ఎల్లవ్వ, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాటి చికాగోలో కార్మికుల రక్తంతో ఎగిరి ఎర్రజెండా...

- నేడు గ్రామ గ్రామాన ఎర్రజెండా ఎగరవేసిన కార్మికులు ....
- బిజేపి ని గద్దె దించండి....
- దేశాన్ని రక్షించండి...
- మాజీ జెడ్పిటిసి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి

**చిగురుమామిడి మే 01( ప్రజామంటలు):** 137 వ మేడే సందర్భంగా మండలంలోని ఇందుర్తి గును కులపల్లి గ్రామాల్లో సోమవారం రోజున గ్రామ పంచాయతీ సిబ్బంది హమాలీ వర్కర్స్ ఏఐటీయూసీ ఆద్వర్యంలో మేడే ఎర్రజెండా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అంద స్వామి పాల్గొని జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ.... కార్మిక వర్గం 137 సంవత్సరాల క్రితం పని గంటల తగ్గింపు కోసం చేసిన పోరాటం లో ఎంతో మంది కార్మికులు అమెరికా లోని చికాగో నగరంలో పోలీసు కాల్పుల్లో మరణించారని, వారి రక్తపు చుక్కలతో ఎగిరిన జెండా నేడు గ్రామ గ్రామాన వారి పోరాట త్యాగం వల్లనే నేడు ఎనిమిది గంటల పని దినం అమలు అవుతుందని ఆయన అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి అనేక అవస్తలు పెడుతుందని ఆయన విమర్శించారు. ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు బిజేపి ప్రభుత్వం ను గద్దె దించాలని, దేశాన్ని రక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గుణుకులపల్లి గ్రామ చౌరస్తాలో హమాలీ సంఘం అధ్యక్షులు దురుగుంటి వెంకటరెడ్డి ఇందుర్తి స్కూల్ చౌరస్తాలో హమాలీ సంఘం అధ్యక్షులు అందే పోచయ్య గ్రామపంచాయతీ కార్యాలయావరణలో గ్రామ సిబ్బంది బుర్రికి లక్ష్మణు జెండా ఎగరవేశారు ఈ కార్యక్రమంలో మేడే సందర్భంగా సీనియర్ హమాలి లకు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్



చైర్మన్ గాదే రఘునాథరెడ్డి ఉప సర్పంచ్ తోట సతీష్, కూన పోచయ్య, సింగల్ విండో వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి,అందే చిన్నస్వామి, రైతు సంఘం మండల కన్వీనర్ కాంతాల శ్రీనివాస్ రెడ్డి, కొమెర భూపతి రెడ్డి, హమాలీ వర్కర్స్ యూనియన్ తో పాటు 50 మంది హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మద్దతుగా తీన్మార్ మల్లన్న టీం

**తిమ్మాపూర్ మే 01 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు తీన్మార్ మల్లన్న టీం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అఖిల్ పాషా ఆధ్వర్యంలో జూనియర్ కారుదర్శులకు రెగులర్ చేయాలని మద్దతు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు అఖిల్ పాషా మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు కూడా 24గంటలు విధులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులతో గొడ్డు చాకిరీ చేయించుకుంటూ, పరీక్షా ఉత్తీర్ణత తో ఉద్యోగులుగా తీసుకొని రెగ్యులరైజ్ చేస్తామన్న ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. బాధలు భరించలేక దాదాపు ఐదు వందల మంది పంచాయతీ కార్యదర్శులు రాజీనామా చేశారని, విధులు నిర్వహిస్తూ, సమయానికి జీతం రాకుంటే రాష్ట్ర వ్యాప్తంగా 53 మంది కార్యదర్శులు ప్రాణాలు కోల్పోయారని కనీసం వారి కుటుంబాలను ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా చనిపోయిన కార్యదర్శుల కుటుంబాలను గుర్తించి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పల్లెలు మెరిసిపోతున్నాయని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి గొప్పలు చెప్పుకునే ముందు పల్లెల్లో పచ్చదనానికి కారణమైన కార్యదర్శులను గుర్తుతెచుకోవలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి మరియు కొంతమందికి మూడు నెలలకు ఒకసారి జీతాలు వేసే రాష్ట్రం దేశంలో తెలంగాణ రాష్ట్రం ఉన్నతమైన స్థానంలో ఉందని మాట్లాడే ముఖ్యమంత్రికి



చీము నెత్తురు ఉందా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి ఏమాత్రం ఉద్యోగులపైన చిత్తశుద్ధి ఉంటే బేషరతుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులందరినీ రెగ్యులరైజ్ చేయాలని జిల్లా అధ్యక్షుడు అఖిల్ పాషా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు రాము, కిరణ్, ప్రణీత్, శేఖర్ రెడ్డి, అరుణ్, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ మోహన, పద్మావతి, కవిత, పద్మ, వనిత, ఉపేందర్, మహేందర్ శ్రీకాంత్ వీరితో పాటు మల్లన్న టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత క్రమంలో ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల మే 01 (ప్రజామంటలు):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 21 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. కార్యక్రమంలో జిల్లా



అదనపు కలెక్టర్ మంద మకరంద ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎంఎల్ఏ సతీష్ కుమార్

**హుస్నాబాద్ మే 01 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో ఈ నెల 5 వ తేదీన రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తో కలిసి ఎమ్మెల్యే



సతీష్ కుమార్ పరిశీలించారు. ఈనెల 5 వ తేదీన హుస్నాబాద్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంతో పాటు, మరికొన్ని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమాల్లో మంత్రి కేటీఆర్ పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే సతీష్ కుమార్ తెలిపారు. అనంతరం మంత్రి కేటీఆర్ భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, జెడ్పిటిసి భూక్యా మంగ, మార్కెట్ కమిటీ చైర్మన్ రజినీ అధికారులు పాల్గొన్నారు.

# ట్రెసా జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు ఘనంగా సన్మానం

**జగిత్యాల మే 01 (ప్రజామంటలు):** ట్రెసా అధ్యక్షులు ఎండి. వకీల్ ని, ప్రధాన కార్యదర్శి నవీన్, తిరుమల్ రావు, చిట్యాల భూమయ్యలను జగిత్యాల రూరల్



తహసీల్దార్ కార్యాలయంలో కలిసి సన్మానించడం జరిగింది. నెల్లుట్ల పూర్ణిమ ప్రభాకర్, పంగ రాజేశం, అటుకుల రవి, కాయిత అంజి, సురేష్ రావు, కట్కూరి శేఖర్. లు పాల్గొన్నారు.

# ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

**సైదాపూర్ మే 01 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అధర్ వర్కర్ యూనియన్ సిఐటియు సంఘం అధ్యక్షుడు పున్నం రామ్మూర్తి మే డే జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.



ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు మండల కన్వీనర్ అదే రమేష్ మాట్లాడుతూ.... చికాగో అమరవీరుల శుభంతో కార్మిక చట్టాల రక్షణకై పోరాడాలని కార్మికులకు ఎనిమిది గంటల పని ఏదైనా కొనసాగా కొనసాగించాలని కనీస వేదం కార్మికుడికి 26 వేల రూపాయలు ఇవ్వాలని అర్హులైన కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పల్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్, కోశాధికారి రాజేందర్, సహాయ కార్యదర్శి సాయిలు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# పౌరాణికులు తీగుళ్ల విశ్వనాథ శర్మకు "పురాణ బ్రహ్మ" బిరుదు ప్రధానము

**జగిత్యాల మే 01 (ప్రజామంటలు):** ప్రముఖ వేద పండితులు తీగుళ్ల విశుశర్మ వారం రోజుల పాటు శివపురాణం మహత్యం గురించి, విజయవంతంగా ప్రవచనాలు గావించిన, సందర్భంగా ప్రముఖ చరిత్రకారులు జైశెట్టి రమణయ్య,



"పురాణ బ్రహ్మ" అనే బిరుదును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న వందల మంది భక్తులు హర్షం వ్యక్తపరిచారు. వారి కుమారుడు జేశెట్టి రాజశేఖర్, సీత లు విశుశర్మ కి అట్టి బిరుదు పటాన్ని అందజేశారు. ఈనాటి కార్యక్రమంలో గీత భవన్ కార్యదర్శి పామ్ పట్టి రవీందర్,శివపురాణం కార్యక్రమం నిర్వహించిన ఊటూరి అశోక్ బాబు, రమాదేవి, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భీమదేవరపల్లి మే 01 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ జడ్పిహెచ్ఎస్ కు చెందిన 1986-87 విద్యా సంవత్సరం 10 వ, తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా



విద్యార్థులు తమ పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా, ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలను ఒకరికొకరు చెప్పుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ కార్యక్రమంలో అరుకాల విక్రమ్ కుమార్, గంజి రాజమౌళి (విక్రమ్ టైలర్స్), రేణికుంట్ల మేరీ, ముజ్జిగ సంపత్, అలిగిరెడ్డి సదాశివరెడ్డి, మాడుగుల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కేంద్రం ప్రారంచిన సర్పంచ్ బత్తుల కొమురయ్య

**సైదాపూర్ మే 01 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలంలోని పెర్కపల్లి గ్రామంలో సర్పంచ్ బత్తుల కొమురయ్య ఎంపీటీసీ జెల్ల మల్లేశం ఉపసర్పంచ్ పోతరాజు శ్రీనివాస్ లతో కలసి కంటివెలుగు ప్రోగ్రాం ప్రారంభించినారు. ఈ



సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి చెంద్రశేఖర రావు ప్రతిష్టత్మాకంగా ప్రారంభించిన కంటివెలుగు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో వైద్యులు స్నిగ్ధ, అప్తాలమిక్ పరమేశ్వరి, హెల్తసిస్టెంట్ బత్తుల లక్ష్మయ్య, కార్యదర్శి యశోద, ఏఎన్ఎంలు పద్మ, ఆశా వర్కర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో హోంగార్డ్ మృతి

**సైదాపూర్ మే 01 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలంలోని ఘనపూర్ గ్రామానికి చెందిన హెూంగార్డు తిప్పారపు సదయ్య (46) జిల్లాలోని చొప్పదండి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం విధులు ముగించుకుని ఇంటికి వెళ్లి తాగడానికి నీరు అతని కూతురు పుట్టిన రోజు వేడుకకు కేకు తీసుకురావడానికి హుజురాబాద్ నుండి ద్విచక్ర వాహనంపై తిరిగి ఘన్పూర్



కు వస్తున్న క్రమంలో రాత్రి జాగిరిపల్లె గ్రామ సమీపంలోని సమ్మక్క సారక్క గుట్ట వద్ద జాగిరిపల్లె గ్రామానికి చెందిన ఇద్దరు యువకుడు గొంగల హరీష్ వయస్సు 19 సం., గొంగల మల్లయ్య వయస్సు 60 సంవత్సరాలు మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు ఎదురుగా వస్తున్న హెూంగార్డు సదయ్య బైకును ఢీకొనగా హెూంగార్డ్ సదయ్య కు తలకు బలమైన గాయాలు తలగగా గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా అంబులెన్స్ ద్వారా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఈ సంఘటనలో సదయ్య రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తుల కన్నీటి పర్యంతంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుని భార్య జయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఆరోగ్యం తెలిపారు.

# కార్మికుల వెన్నంటి ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**భరోసా ఇచ్చిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**మేడే వేడుకల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి**

**జగిత్యాల మే 01 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో ఐ.ఎన్.టి.యు.సీ. 327 అధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి మేడే వేడుకలు పాల్గొని జెండా ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



మాట్లాడుతూ.... కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టిసి ముందు వరుసలో ఉంటుందన్నారు. విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం... ఫిట్మెంట్, వేతనాల పెంపు కోసం ఆర్టిజెన్ల హక్కుల సాధనలో ఐ.ఎన్.టి.యు.సీ. ప్రధాన పాత్ర పోషించింది. ఐఎన్టియుసి కాంగ్రెస్ అనుబంద సంఘం అయినప్పటికీ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కార్మికుల వెంటే ఉంటానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు తిరుపతి రెడ్డి, రాంజీ నాయక్, ప్రమోద్, శంకర్, రాజమౌళి, కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, కల్లేపల్లి దుర్గయ్య, బింగి రవి పాల్గొన్నారు.

# వార్డుల్లో అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

**జగిత్యాల మే 01 (ప్రజామంటలు):** వార్డు 9 మరియు 11 లలో అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్. ఈ సందర్భముగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.... పనులు నాణ్యత తో చేయాలని, అధికారులు



ఎప్పటికపుడు పర్యవేక్షణ చేయాలని, మరియు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ త్వరితగతిన పూర్తి చేస్తూ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. వీరి వెంట కౌన్సిలర్ విద్ధి శ్రీలత రామ్మోహన్, కూతురు రాజేష్, నాయకులు ఆనంద్ రావు, అధికారులు ఉన్నారు.

# చారిత్రాత్మకమైన స్థలంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటు దుర్మార్గం

- ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వెంటనే ప్రభుత్వం విరమించుకోవాలి
- ఫ్యాక్టరీ నిర్మాణంతో మాయం కానున్న బౌద్ధ సమాధులు
- ఫాక్టరీ నిలిపివేసేదాక ప్రజలకు అండగా ఉండి పోరాడుతాం
- న్యాయపోరాటంలో ప్రజలకు అండగా ఉంటాం
- తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొ. కోదండరాం హామీ

**వెల్గటూర్/జగిత్యాల మే 01 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంబంపల్లి – పాసిగామ గ్రామాల వద్ద చారిత్రాత్మక స్థలంలో ఇథనాల్ ఫాక్టరీ కట్టాలని చూడడం దుర్మార్గపు చర్య అని తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొ. కోదండరాం విమర్శించారు. సోమవారం ఆయన టీజేఎస్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి నేతృత్వంలో పాసిగామ – స్థంభంపల్లి గ్రామాల ప్రజలను కలిసి వారి ఆవేదన, ఇథనాల్ ఫాక్టరీ వద్దని అడ్డుకునేందుకు చేస్తున్న పోరాటాల ను అడిగి తెలుసుకున్నారు. ఇథనాల్ ఫాక్టరీ నిర్మాణం తో ప్రజలకు కలిగే కష్ట – నష్టాల గురించి చర్చించారు. రెండు గ్రామాల ప్రజలను కలిసి మాట్లాడారు. ఫాక్టరీ నిర్మాణ స్థలాలను, పురాతన చారిత్రాత్మక స్థలాలను, అక్కడ ఉన్న పలు రకాల ఆనవాళ్లను స్వయంగా తిరిగి పరిశీలించారు. ఈ ప్రాంత గుట్ట బుద్ధుడు నడియాడిన నేల అని ఇక్కడ బౌద్ధ సమాదులో దానికి నిదర్శనమని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొ. కోదండరాం తెలిపారు. ప్రభుత్వం ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్న పాశిగామ, స్థంబంపల్లి గ్రామాల దగ్గర గల స్థలాన్ని, చారిత్రాత్మకమైన బౌద్ధ సమాదులను పాశిగామ గ్రామస్తులతో కలిసి పరిశీలించడం అందరినీ ఎంతగానో ఆకర్షించింది. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ పాశిగామ గుట్టలు ఒకప్పుడు బౌద్దులు తిరిగిన ప్రాంతం అని ఇక్కడి సమాదులతో పాటు ఇతర బౌద్ధ ఆనవాళ్లే నిదర్శనం అన్నారు. ఫ్యాక్టరీ ఏర్పాటుతో చారిత్రత్మకమైన బౌద్ధ అనవాళ్లు కనుమరుగవుతాయని తెలిపారు. పచ్చని పంటలతో ఉన్నటువంటి ప్రాంతాన్ని బొందల గడ్డగా మార్చేందుకే ఇథనాల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు



ఉద్యమం చేస్తుంటే ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం తగదన్నారు. ప్రజల ప్రాణాలను హరించి ఫ్యాక్టరీని ఎవరు కోరుకోవడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసి న్యాయస్థానాలను కూడా ఆశ్రయించి ఈప్రాంత ప్రజలకు న్యాయం జరిగి ఫాక్టరీ నిర్మాణం నిలిచిపోయేంత వరకు పోరాటం చేస్తామన్నారు. పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం,మహిళలు అని కూడా చూడకుండా విచక్షణా రహితంగా చితకబాదడం బాధాకరం అన్నారు. ఇకనైనా పోలీసులు, ఉన్నతాధికారులు ఈ దుర్మార్గపు చర్యలను, ప్రజలను హింసించడం, తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని కోరారు. లేనిపక్షంలో తగిన విధంగా ప్రజలకు అండగా రాష్ట్ర స్థాయిలో ఆందోళనలు నిర్వహించాల్సి వస్తదని కోదండరాం హెచ్చరించారు. స్థంభంపల్లి, పాసిగామ గ్రామాల వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాల వల్ల తడిసిన వరి ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. వడ్లు కొనుగోలు చేస్తామని కొబ్బరికాయలు కొట్టి నెల రోజులైనా ఒక్క గింజ కూడా జోకక పోవడం వల్లనే రాష్ట్ర వ్యాప్తంగా రైతులు నష్టపోయారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ జనసమితి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ కంతి మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, దళిత లిబరేషన్



ఫ్రొంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడీ సుదర్శన్ లు ఇథనాల్ ఫాక్టరీ వల్ల కలిగే నష్టాలు, ఫాక్టరీ నిలిపివేసేందుకు చేయబోయే ఉద్యమ కార్యాచరణ గూర్చి మాట్లాడారు. జనసమితి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి తరుణ్, నాయకులు నంద గోపాల్, చిట్యాల రాజేందర్, వన్నెల శశి, గౌరి శంకర్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు. స్థంభంపల్లి ఎంపిటిసి పొడేటి సతీష్, పాసిగామ సర్పంచ్ బొప్పు తిరుపతి, ఆయా గ్రామాల నాయకులు, యువత మహిళలు, ప్రజలు ప్రొ. కోదండరాం కు ఇథనాల్ ఫాక్టరీ వల్ల కలిగే నష్టాలు, ప్రభుత్వ, ఈప్రాంత ప్రజాప్రతినిధుల వైఖరి, పోలీసులు పెడుతున్న ఇబ్బందులు, లాఠీచార్జి తదితర విషయాలను వివరించారు.

# తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు

**ధర్మపురి మే 01 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ పక్షాన ధర్మపురి లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ%ౌ%. గత రెండు మూడు రోజుల నుండి కురుస్తున్నటువంటి వర్షాలకు రైతులు చాలా ఇబ్బంది పడుతు రైతులు చాలా పంట నష్టపోతున్నారన్నారు. గత నెల రోజుల నుండి వరి కోతలు ప్రారంభమైనప్పటికీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుపై సరి అయిన ఏర్పాట్లు చేయక పోవడంతో ఈ యొక్క అకాల వర్షాలకు రైతులు తీవ్ర నష్టానికి గురి అవుతున్నారన్నారు. గత వారం రోజుల నుండి వాతావరణ శాఖ, రాబోయే వారం రోజులు భారీ వర్షాలు ఉన్నాయని వర్ష సూచన చేస్తున్నప్పటికీ కూడా ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం వరి ధాన్యం కొనుగోలుపై ఎటువంటి తగిన చర్యలు తీసుకోకపోవడంతో ఈరోజు రైతులు తీవ్ర నష్టానికి గురి అవుతున్నారన్నారూ, కేంద్ర ప్రభుత్వం, రైతులకు ఎటువంటి నష్టం జరగకూడదని ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పసల్ బీమా యోజన పథకాన్ని మన తెలంగాణ ప్రభుత్వం మన రాష్ట్రంలో అమలు చేయక రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందన్నారూ, తడిచిన వరి ధాన్యాన్ని ప్రతి గింజతో పాటు కొనుగోలు చేసి రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని భారతీయ జనతా పార్టీ, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదన్నారు లేనియెడల భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన నిలబడి రైతు ఉద్యమాన్ని లేవనెత్తుతామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బెజ్జారపు లవన్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు అప్పం శ్రీనివాస్, జిల్లాఅధికార ప్రతినిధి మరిపెల్లి సత్యం, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బండారి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా కార్యదర్శి ఆకుల



శ్రీనివాస్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, పల్లెర్ల సురేందర్, అప్ప మల్లేష్, పోతంశెట్టి శేఖర్, నరేడ్ల శంకర్, సంగి మాధవ్, కాశెట్టి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, నగరేశ్వర, శ్రీ సీతా రామచంద్ర స్వామి ప్రతిష్ఠా మహెూత్సవం

**జనగామ మే 01 (ప్రజామంటలు):** జనగామలోని వైశ్య భవన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించుకున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, నగరేశ్వర, శ్రీ సీతా రామచంద్ర స్వామి ప్రతిష్ఠా మహెూత్సవ సందర్భంగా ఐదవ రోజున 101 గోత్రముల వారితో ప్రత్యేక అభిషేకములు, సువాసిని



పూజా కార్యక్రమాలు ధన్యాధివాసము, చాయాధివాసము, ఆధివాస హెూమములు ఎంతో వైభవంగా నిర్వహించారు. సోమవారం అన్నదానం చేశారు. జనగామలోని పెద్ద మొత్తంలో వైశ్య కుటుంబాలు పాల్గొని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య, ట్రస్ట్ అధ్యక్షులు పజ్జూరి గోపయ్య, కార్యదర్శి బుద్ధ రమేష్,కోశాధికారి రామిని రాజేశ్వర్ లతో పాటు జైన రమేష్, మహంకాళి హరిచందర్ గుప్త, బిజ్జాల నవీన్, తడకమళ్ళ నరసింహ రావు, పుల్లూరి శ్రీనివాస్, పజ్జూరి జయాహరి, లక్ష్మి నరసయ్య, కోకల మల్లేశం, సరాబు వీరన్న, తోడుపునూరి ప్రసాద్, గందె వేణు, యాంసాని శ్రీనివాస్, వైష్య రత్నాల సభ్యులు, జనగామలోని పురప్రముఖులు పెద్దలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోవిడ్‌లో ప్రాణాలు తెగించి పనిచేస్తే ఇదా ప్రతిఫలం?

- సర్కార్ పై కోవిడ్-19 పేషంట్ కేర్ సిబ్బంది ఆగ్రహం
- గాంధీ దవాఖాన ఎదుట రోజంతా ధర్నా

**సికింద్రాబాద్ మే 01 ( ప్రజామంటలు):** కోవిడ్ పాండమిక్ లో గాంధీ ఆసుపత్రి కరోనా వార్డుల్లో ప్రాణాలు తెగించి పాజిటివ్ పేషంట్లకు సేవలందించిన తమను గత నెల విధుల్లోనుంచి తొలగించిన ప్రభుత్వ చర్య దారుణమని, తమ సేవలకు కేసీఆర్ సర్కార్ ఇచ్చిన ప్రతిఫలం ఇదా! అంటూ విధుల్లోనుంచి తొలగించబడిన కోవిడ్–19 పేషంట్ కేర్ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీ ఆసుపత్రి మెయిన్ గేట్ ఎదురుగా ఉన్న భారీ గాంధీ విగ్రహం వద్ద వారు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమను తిరిగి విధుల్లోకి తీసుకునేంతవరకు తమ ఆందోళనను విరమించేది లేదన్నారు. కోవిడ్ సమయంలో సొంత భర్త, భార్య కూడ పేషంట్ల దగ్గరికి రాలేదని, అలాంటి సమయంలో తాము పేషంట్ల దగ్గరుండి వారి డైపర్ లను కూడ చేంజ్ చేశామని, అప్పుడు తమతో పాటు డ్యూటీ చేసిన ఐదుగురు తోటి సిబ్బంది చనిపోయారని వారు గుర్తు చేశారు. బంగారు తెలంగాణ అని గొప్పలకు పోయే కేసీఆర్ సర్కార్ తీరు చూస్తుంటే అన్నం పెట్టిన వాడికి సున్నం పెట్టడంలా ఉందని వారు ఎద్దేవా చేశారు. ఇప్పటికే తాము మంత్రులు తలసాని శ్రీనివాస యాదవ్, హరీష్ రావు, డీఎంఈ రమేశ్ రెడ్డి లను కలిశామని, కాని వారు స్పందించడం లేదని, అస్సలు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఉపాధి లేక ఇంటి అద్దెలు కట్టలేకపోతున్నామని, 244 మందిని తిరిగి విధుల్లోకి తీసుకోకపోతే తమకు చావే గతి అని, దీనికి



ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు బాధ్యత వహించాలని హెచ్చరించారు. నందిని, దివ్య, సరిత, సంధ్య, తేజ, విజయ్, కరుణాకర్, వేణు శంకర్ లతో వందకు పైగా పేషంట్ కేర్ సిబ్బంది ధర్నాలో పాల్గొన్నారు.

# మే 4న క్రీస్తుజ్యోతి మందిర ప్రతిష్ఠ ప్రార్ధన, పండుగల పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ ఏప్రిల్ 30 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని గెత్సేమనే ప్రార్ధన మందిరంలో ఆదివారం కరుణాపురంలో నూతన నిర్మించిన క్రీస్తు ప్రార్ధన మందిరం ప్రతిష్ఠ, ప్రతి యేటా ఘనంగా జరిగే ప్రార్ధన పండుగల పోస్టర్ ను ఆవిష్కరించారు. జనగామ జిల్లా సరిహద్దులో ఉన్న కరుణాపురంలో మే 3వ తారీఖు నుండి 9 వరకు క్రీస్తుజ్యోతి మినిస్ట్రీస్ ఫౌండర్ డాక్టర్ సంగాల పాల్సన్ రాజు, డాక్టర్ జయప్రకాశ్ గోపు నిర్వహణ సారథ్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతాయి. గత కొన్ని సంవత్సరాలుగా



ఎన్నో వ్యయప్రయాసాల కోర్చి అత్యాధునికంగా వేలాది మంది భక్తులు కూర్చునే వీలుగా అద్భుతంగా నిర్మించిన నూతన క్రీస్తు జ్యోతి ప్రార్ధన మందిరం ప్రతిష్ఠ ను మే 4వ తేదిన ఉదయం 7 గంటలకు డాక్టర్ సంగాల పాల్సన్ రాజు ప్రారంభిస్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, కర్నాటక, ఢిల్లీ, దేశ విదేశాలనుండి భక్తులు వేలాది సంఖ్యలో హాజరౌతారు. ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరైన జయకరంగా కొనసాగడానికి సహకరించాలని జనగామ మందిరం సంఘ కాపరి బ్రదర్ హానోకు కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘ నాయకులు జి. కృష్ణ, ఇనుముల నర్సయ్య, కాగితాల రవి, కొంపెల్లి రామచంద్రం, మెకానిక్ పి. రవి, కె. గణేష్, కొయ్యడ రవి, మేడబోయిన రాజు, గాదెపాక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల దినోత్సవం, ఏఐటియూసి పతాక ఆవిష్కరణ

**ధర్మపురి మే 01 (ప్రజామంటలు):** వ్యవసాయ మార్కెట్ కమిటి ధర్మపురి చైర్మన్ అయ్యోరి రాజేష్ కుమార్ కార్మికుల దినోత్సవాన్ని పూరస్కరించుకొని మార్కెట్ కమిటి యార్డు ముందు ఏఐట్నియూసి పతాకాన్ని ఆవిష్కరించి హమలీలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మార్కెట్ కమిటి నుండి లైన్సుసు పొందియున్న హమలీలకు మరియు ఆడ కూలీలకు యూనిఫాం (బట్టలు) పంపిణి చేయడం జరిగింది. మరియు మార్కెట్ యార్డులో డిసిఎంఎస్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రాత్రి కురిసిన అకాల వర్షం కారణముగా తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు తడిచిన ధాన్యాన్ని మరియు పొడి ధాన్యాన్ని వేరు చేసి పెట్టాలని సూచించారు. ఇట్టి విషయాన్ని సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకవెళ్లి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సంగి సత్తమ్మ, జైన పిఏసిఎస్ చైర్మన్ సొల్ల నరేష్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్



అక్కినపెల్లి సునీల్ కుమార్, సభ్యులు మైనేని వెంకటి, మామిడి శ్రీనివాస్, హమాలీ సంఘం అధ్యక్షుడు దుగ్గిల్ల మల్లేష్, మునిసిపల్ కో–ఆప్షన్ సభ్యులు అప్పాల వసంత్, ప్రజా ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక దినోత్సవ సందర్బంగా జెండా ఆవిష్కరణ

**కోరుట్ల టౌన్ మే 01 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలో తెలంగాణ రాష్ట్ర భవనల నిర్మాణం కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి రామిళ్ల రాంబాబు ఆధ్వర్యంలో పట్టణంలోని బాబు జాగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ




కార్యక్రమంలో రామిల్ల రాంబాబు మాట్లాడుతూ.... కార్మికులు అందరూ సమిష్టిగా ఉండాలని నిత్యావసరాల ధరలు పెరిగినందున రోజు వారి కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేసారు. అలాగే మహిళలకు రోజు వారి వేతనం 500 రూపాయలు పెంచాలని మహిళ కార్మిక సంఘం అధ్యక్షులు శనిగరపు సాయమ్మ చిట్యాల గంగు వంక లక్ష్మి డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో చిట్యాల లక్ష్మాన్ తెడ్డు రాజాం, వంక రాందాస్, అల్లం మొగిలి, అంబేద్కర్ మాదిగ యువజన సంఘ అధ్యక్షులు చిట్యాల కరుణాకర్, ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ బలవంతుల సురేష్ లీగల్ అడ్వైసర్ చిట్యాల లచ్చయ్య, తల్లపెళ్ళి మనోజ్, తెడ్డు గంగారాం, చిట్యాల మహేష్, గంగారాం, చిట్యాల సాయికృష్ణ, బొల్లే గంగాధర్, సెంట్రిగ్ యూనియన్ అధ్యక్షుడు యటం కృష్ణంరాజు, లడ్డు, చెట్పల్లి బాగవ్వ, ఆనంద్, శనిగరపు సురేష్, బొమ్మేన కిషోర్, నసీర్, సల్మాన్, కమిల్, అస్లాం, కిరణ్, మహేందర్, రాజు, దొబ్బల కవిత, రమాదేవి, నర్సు వజ్రమ్మ, కసవ్వ, దుర్గమ్మ, భాగవ్వ, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో ఘనంగా జరిగిన మేడే ఉత్సవాలు

**ఎల్కతుర్తి మే 01 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలో మేడే ఉత్సవాలకు సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథిగా ఏఐటిసి హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు ది రామ్మూర్తి హాజరై మాట్లాడాడు. కార్మికుల హక్కుల కొరకు పోరాటం చేసి 8 గంటలు పని ఎనిమిది గంటలు విశ్రాంతి ఎనిమిది గంటలు నిద్ర హక్కులను సాధించుకున్నారు.





అదేవిధంగా కార్మికులకు రావలసిన పిఎఫ్ గాని ఇంకా ఎన్నో సదుపాయాలు రావాల్సి ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మికులకు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తే కార్మికుల హక్కుల కొరకు ఇంక ముందు ఉద్యమాలు పోరాటాలకు అయిన పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన కార్మికులు ఆటో యూనియన్ కార్మికులు తాపీ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు హమాలీ కార్మికులకు అనేక సమస్యలపై ఉద్యమించాలని వారి హక్కులను సాధించేవరకు ఈ పోరాటం ఆగదని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేష్ గోలి రాజేశ్వరరావు సిపిఐ మండల సహాయ కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్ మండల కార్యవర్గ సభ్యులు, తండ మొండయ్య, ఎం. మల్లయ్య, కంచర్ల సదానందం, ఆరెపల్లి చంద్రమౌళి, వేముల కుమారస్వామి, యాల భాస్కర్ రెడ్డి, కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

**జగిత్యాల మే 01 (ప్రజామంటలు):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఎస్పీ భాస్కర్ ఆదేశించారు. ఈ



రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మేడిపల్లి మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు 8 మందిని గల్ఫ్ కు పంపిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసిన విషయంలో విచారణ జరిపి కేసు నమోదు చేయాల్సిందిగా మెట్ పల్లి డిఎస్పీ ని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఉచిత వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

- పిల్లల రిజిఉస్ట్రేషన్ ఫీజుల ఖర్చులు మొత్తం నేనే భరిస్తా
- పిల్లల దగ్గర నుండి ఫీజులు వసూలు చేయకండి
- ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్

**వేలేరు మే 01 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు బొల్లం రాజు ఆధ్వర్యంలో ఒక నెల రోజుల పాటు ఉచిత శిక్షణ శిబిరాన్ని వేలేరు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ సోమవారం ప్రారంభించారు. అనంతరం ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి దాదాపు 80 నుండి100 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ యొక్క వేసవి శిక్షణ తరగతులకు రావడం చాలా సంతోషకరం అన్నారు. వేడి నీళ్లకు చల్లని నీరు తోడు అయినట్టు విద్యార్థులను వారి ప్రతిభను వెలికి తీసే విధంగా పాటుపడుతున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దాదాపుగా 2011వ సంవత్సరంలో ప్రారంభమైన ఈ శిక్షణ తరగతులు ప్రతి సంవత్సరం ఒక నెల రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం చాలా సంతోషకరం అన్నారు. పిల్లల వద్ద నుండి డబ్బులు వసూలు చేయకూడదని ఆ డబ్బులు మొత్తం నేను భరిస్తానని అన్నారు. పిల్లలు, పిల్లల తల్లితండ్రులు సంతోషంతో ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ శిక్షణ తరగతులను ఇలాగే కొనసాగించాలని అందుకోసం మీకు కావలసిన సహాయ



సహకారాలు ఎల్లవెలలా అందచేస్తామని సర్పంచ్ కాయిత మాధవరెడ్డి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు మొగిలిచెర్ల శ్రీనివాస్, విద్యార్దిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ది ఫర్టైల్ బ్రేన్స్ అంతర్జాతీయ ఆంగ్ల సాహితీ సంస్థ జూమ్ సమావేశంలో రేణుకుంట్ల మురళి

**జనగామ మే 01 (ప్రజామంటలు):** ది ఫర్టైల్ బ్రేన్స్ అంతర్జాతీయ ఆంగ్ల సాహితీ సంస్థ ఓపెన్ థీమ్ పై జూమ్ సమావేశం సంస్థ అధినేత కె.కుమార్ ప్రసన్న ఆధ్వర్యంలో శిల్ప హోస్ట్ గా వ్యవహరించి సమావేశాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రపంచ నలుమూలల నుండి కెనడా, యుకె, యుఎస్ఎ, పాకిస్థాన్, బ్రెజిల్, ఫిలిఫ్పీన్స్, సింగపూర్, ఇజ్రాయిల్, ఇండియా, గ్రీకు, నెదర్లాండ్స్, రోమానియా, దుబాయ్, నేపాల్, బంగ్లాదేశ్, జమైకా దేశాల నుండి ముప్పై ఆరు మంది ప్రముఖ కవులు, రచయితలు పాల్గొని అనేక అంశాలు ప్రేమ, అనురాగం,ప్రకృతి వైవిధ్యం, స్త్రీ వాదం, మానవ జీవితం, ప్రపంచ శాంతి, పేదల పట్ల కరుణ కలిగి ఉండటం మొదలైన అంశాలపై రాసిన కవిత లను ఆలపించారని తెలంగాణ రాష్ట్రం నుండి చాలా చురుకుగా పాల్గొంటున్న సంస్థ రాష్ట్ర కో-కన్వీనర్ రేణుకుంట్ల మురళి తెలిపారు. ఈ సమావేశంలో నైమా చంచౌన్,మిర్సియా డన్ దత్తా,జనర్లిస్మో బ్ర్యాన్ ఫ్రాంకో,డాక్టర్ గంగలక్ష్మి పట్నాయక్, రిచర్డ్ స్పిసాక్,రేయ్ విటాకర్,రేణుకుంట్ల మురళి, మనటిటా హచిన్ సన్, అలెగ్జాండ్రియా పెసరోపోలో, ఐజాక్ కోహీన్, శ్రధరన్ పరకోడే,గార్గి మిశ్రా, డామినిక్ విండ్రామ్, శ్యాం ప్రసాద్ పట్నాయక్, మైఖేల్ ఆంతోని ఇంగ్ రాం, డాక్టర్ రూపాలి సర్కార్ గౌర్, లక్ష్మణ్ రావు, గరిమ సుడాన్ కపూర్, రఫత్ వనీ, సువర్ణ, పి. ఉమేశ్ మోహిట్కర్, మేరియా ఎల్విరా, సిల్వియా అంగ్, ప్రభా




శాస్త్రి జ్యోషుల, మిలి దాస్, మీనా చౌవాన్, డానే ఇన్సీ, సిసి అర్ష్రగ్రా, శాలిని నందకియోల్యార్, డాక్టర్ రతన్ ఘోష్, ఫంకూరి సింహా, లేడా రోజ్ డెలిమా, సుశాంత్ రపా, బసుదేవ్ పాల్, శామ్యూల్ రే తదితరులు పాల్గొన్నారు.

## భోళాశంకర్‌లో చిరు స్టైలిష్ లుక్

### చిరంజీవి వింటేజ్ లుక్ విడుదల

రీసెంట్‌గా మెగాస్టార్ చిరంజీవి నటించిన 'వాల్తేరు వీరయ్య' చిత్రంలోని ఆయన లుక్‌కి ఫ్యాన్స్ ఫిదా అయిన విషయం తెలిసిందే. మరోసారి అలాంటి లుక్‌లోనే దర్శనమిచ్చి సోషల్ మీడియాని షేక్ చేశారు మెగాస్టార్ చిరంజీవి. ఆయన హీరోగా.. స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోన్న మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్'. రామబ్రహ్మం సుంకర భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ ఇటీవల హైదరాబాద్‌లో హై-ఆక్టేన్ ఇంటర్వెల్ ఎపిసోడ్‌ను పూర్తి చేశారు. దీనితో 80 శాతం షూటింగ్ పూర్తి చేసుకుందీ చిత్రం. తాజాగా 'మే డే'ని పురస్కరించుకుని చిరంజీవి వింటేజ్ మాస్ లుక్‌లో కనిపించే మూడు కొత్త పోస్టర్‌లను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్స్ ప్రస్తుతం సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ఈ పోస్టర్లలో మెగాస్టార్ గ్రే కలర్ యూనిఫాంలో టాక్సీ డ్రైవర్‌గా కనిపిస్తున్నారు. టాక్సీని పక్కకు ఆపి.. టీ టైమ్‌ని ఆస్వాదిస్తూ కనిపించారు. ఛార్మింగ్ స్మైల్‌తో యంగ్ అండ్ డైనమిక్‌గా ఇందులో చిరు కనిపిస్తున్నారు. 'మే డే'కి పర్ఫెక్ట్‌గా సింక్ అయ్యేలా ఉన్న ఈ పిక్స్‌తో.. మెగా ఫ్యాన్స్‌లో కూడా ఊపు కనిపిస్తోంది. ఇంతకు ముందు వరకు ఈ సినిమాపై అంతగా ఫ్యాన్స్ దృష్టి పెట్టిన దాఖలాలు కనిపించలేదు. కానీ.. వింటేజ్ మాస్ లుక్‌లో మెగాస్టార్ కనిపించడంతో.. మళ్లీ 'వాల్తేరు వీరయ్య'లా మెగాస్టార్ మ్యాజిక్ చేయబోతున్నారంటూ.. ఈ లుక్స్‌పై ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి తదుపరి షెడ్యూల్ కోల్‌కత్తాలో ప్రారంభం కాబోతోంది. ఇందులో చిరంజీవి, కీర్తి సురేష్, తమన్నా , వెన్నెల కిషోర్ ఇతరులతో కూడిన ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లుగా మేకర్స్ వెల్లడించారు. ఆ తర్వాత చిరంజీవి, తమన్నాలపై ఓ పాటను చిత్రీకరించేందుకు యూనిట్ యూరప్ వెళ్లనున్నారు. మహతి స్వర సాగర్ రాకింగ్ నెంబర్‌ని స్కోర్ చేశారు. యూరప్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత



కొంత టాకీ పార్ట్, ÷-లక్లైమాక్స్ షూట్, భారీ సెట్ సాంగ్ చిత్రీకరిస్తాం. దాంతో జూన్ నెలాఖరుకు సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది. సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని మేకర్స్ తెలిపారు.

## థాంక్యూ పప్స్..!

### ప్రభాస్‌కు అనుష్క రిప్లై

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ , స్వీటీ అనుష్కపై ఈ మధ్య కాస్త వార్తలు తగ్గాయనే చెప్పుకోవాలి. అంతకు ముందు వీరిద్దరి విషయంలో వార్తలు ఏ విధంగా వైరల్ అయ్యాయో తెలియంది కాదు. మరీ ముఖ్యంగా వీరిద్దరికి పెళ్లి అంటూ ఎప్పటికప్పుడు వార్తలు రావడం, ఆ వార్తలని ఇద్దరూ ఖండించడం.. ఇలా ఎప్పుడూ ఈ ఇద్దరి పేర్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉండేవి. కానీ ఈ మధ్య అనుష్క ఓ పారిశ్రామిక వేత్తని పెళ్లి చేసుకోబోతున్నట్లుగా వార్తలు వచ్చాయి. అప్పటి నుంచి ప్రభాస్ పేరు అనుష్క విషయంలో వినబడటం తగ్గింది. అయితే ఇప్పుడు మళ్లీ వీరిద్దరి పేర్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అందుకు కారణం అనుష్క ప్రధాన పాత్రలో నటిస్తున్న 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' చిత్రమే కావడం విశేషం. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' చిత్రాన్ని ప్రభాస్‌కి చెందిన యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. తాజాగా ఈ చిత్ర టీజర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ టీజర్‌ని ప్రభాస్ తన ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేసి.. యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపాడు. అంత వరకు బాగానే ఉంది కానీ.. ప్రభాస్ ఇన్‌స్టాలో చేసిన ఈ పోస్ట్‌కు అనుష్క ఇచ్చిన రిప్లయ్ ఉంది చూశారూ.. అదే ఇప్పుడు ప్రభాస్‌ని నలుగురిలో తిరగనీయలేనంత పని చేసింది. ఇంతకీ అనుష్క ఏమని రిప్లయ్



ఇచ్చిందంటే.. 'థ్యాంక్యూ పప్పు' అంటూ అనుష్క తన ఇన్‌స్టా స్టోరీలో పోస్ట్ చేసింది. దీంతో ప్రభాస్ నిక్ నేమ్ ఇదా అంటూ అందరూ 'పప్పు' అనే పేరును ట్రెండ్ చేస్తున్నారు. వాస్తవానికి ఇది ప్రభాస్ నిక్ నేమ్ అయి ఉండదు. వీరిద్దరూ మంచి స్నేహితులు. ప్రభాస్‌ని కేవలం అనుష్క అలా పిలుస్తుందేమో.. సోషల్ మీడియాలో కూడా అలాగే పిలుస్తూ థ్యాంక్స్ చెప్పేసింది. అయితే ప్రభాస్ కటౌట్‌కి, ఆ పేరుకి ఏమైనా సంబంధం ఉందా? అని ఫ్యాన్స్ ఫీలవుతుంటే.. యాంటీ ఫ్యాన్స్ అయితే ర్యాగింగ్‌కు దిగేశారు. మొత్తంగా.. ప్రభాస్ స్పందనపై అనుష్క ప్రతిస్పందన సోషల్ మీడియాలో ఓ చిన్నపాటి యుద్ధాన్నే తలపిస్తుంది. ఇక 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' టీజర్ విషయానికి వస్తే.. చాలా గ్యాప్ తర్వాత అనుష్క నటించిన చిత్రమిది. టీజర్ ప్రామిసింగ్ ఉండటంతో పాటు.. రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందనేది ఈ టీజర్ చెప్పేస్తోంది. చాలా గ్యాప్ తర్వాత అనుష్కను ఈ టీజర్‌ను చూసిన ఆమె ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తూ.. ఈ టీజర్ ట్రెండ్ అయ్యేలా చేస్తున్నారు.

## మున్సిపల్ ఆధ్వర్యంలో కార్మికులకు సన్మానం

**జగిత్యాల మే 01 (ప్రజామంటలు):** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని హనుమాన్ వాడ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక వార్డు కౌన్సిలర్ తోట మల్లికార్జున్ సహకారంతో 15వ వార్డు లో గల ఎల్లమ్మ గుడి ఆవరణలో సోమవారం మున్సిపల్ కార్మికులను







సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులను శాలువాలతో సన్మానించి, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కౌన్సిలర్ తోట మల్లికార్జున్ మాట్లాడుతూ.... ప్రతి ఏటా మే ఒకటో తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా మున్సిపల్ కార్మికులు గత రెండు సంవత్సరాల క్రితం కరోనా సమయంలో సొంత కుటుంబ సభ్యులు సైతం కరోనా సోకిన వారి వద్దకు రావడానికి సాహసించని సమయంలోను తమ ప్రాణాలను, కుటుంబాలను సైతం త్యాగం చేసి ప్రతి ఇంటికి వెళ్లి చెత్తను సేకరించి జగిత్యాల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం జరిగిందన్నారు. కార్మికులను చిన్నచూపు చూడకుండా వారి సేవలను ఎల్లప్పుడు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వీర్ దళ్ యువక నిర్మాణ శిభిరం ముగింపు వేడుకలు

### ఆకట్టుకున్న యువకుల విన్యాసాలు

**సికింద్రాబాద్ మే 01 ( ప్రజామంటలు):** గత 9 రోజులుగా మేడిబావి ఆర్య సమాజం లో జరుగుతున్న యువక నిర్మాణ శిభిరం ముగింపు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆర్య వీర్ దళ్ ప్రాంతీయ సంచాలకులు డా. ధర్మతేజ మాట్లాడుతూ.... సంస్కృతి రక్ష, శక్తి సంచయం, సేవ అనే




మూడు ఉద్దేశాలతో దేశవ్యాప్తంగా ఆర్య వీర్ దళ్ యువతను తీర్చిదిద్ది వారిలో దైవభక్తి, దేశభక్తి, పెంపొందింపచేసి సమాజానికి ఉత్తమ పౌరులుగా అందిస్తుందన్నారు. నేడు మహిళలు, పసికందులపై అత్యాచారాలు లాంటి ఘోర నేరాలు జరుగుతున్న నేపద్యంలో బాలబాలికల్లో నైతిక విలువలు, శారీరక దారుడ్యం, ఆత్మరక్షణ, పెంపొందించడానికి ప్రతి జిల్లాలో ఇలాంటి శిక్షణా శిభిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈసందర్భంగా గత 9 రోజులుగా శిక్షణ పొందిన 200 మంది యువతీ, యువకులు పథ సంచలనం, యోగాసనాలు, సర్వాంగ సుందర వ్యాయమం, సూర్య నమస్కారం, లాఠీ విన్యాసం, కరాటే,పిరమిడ్ తో పాటు పలు ప్రదర్శనలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సార్వదేశిక ఆర్య వీర్ దళ్ అధ్యక్షులు స్వామి దేవవ్రత సరస్వతీ యువకులను ఆశీర్వదించారు. ఆర్య సమాజ్ ప్రెసిడెంట్ ఎం.ఆర్. రవీందర్, టి. శ్రీనివాస్, జయరాజ్, ధర్మపాల్, భానుప్రకాశ్, యశ్వంత్, నర్సింగ్రావు, ధర్మేంద్ర జిజ్ఞాసు, పాల్గొన్నారు.

## వేలేరు మండలంలో ఘనంగా మేడే వేడుకలు

### మేడే సందర్భంగా పలు చోట్ల జెండాల ఆవిష్కరణ

**వేలేరు మే 01 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో తాపి మేస్త్రీల సంఘం, హమాలి సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ.... మన దేశంలో






కార్మికులకు హక్కులు కల్పించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన లేకుండా ఈ దేశంలో కార్మిక చట్టాలు లేవు ఆయన చేసిన కృషి త్యాగాలను మేడే సందర్భంగా ఈ దేశ కార్మికులు కమ్యూనిస్టులు గుర్తుచేసుకోవాలి 12 గంటల నుంచి ఎనిమిది గంటలకు సమయాన్ని తగ్గించాలని 1942 నవంబర్ 27న ఢిల్లీలో తన అధ్యక్షతన నిర్వహించిన నాలుగో భారత కార్మిక సదస్సులో ప్రతిపాదించారు. పరిశ్రమల్లో రోజుకు 12 గంటల పని విధానాన్ని వ్యతిరేకించారు. ఈ తరహాలో వారానికి 48 గంటల పని విధానాన్ని తీసుకువచ్చారు. శ్రమకు తగ్గ ప్రతిఫలాన్ని అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వేలేరు మండల తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షులు కోడూరి కర్ణాకర్, హమాలి సంఘం అధ్యక్షులు నాగరాజు, సంపత్, కోటి, రాజు, సాంబరాజు, భాస్కర్, రాజు, వెంకటయ్య, చంద్రయ్య, కనకయ్య, సంపత్, వెంకటస్వామి తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com